WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, జూన్ 7, 2025 | సంపుటి - 21 | సంచిక 261 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం


- కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్
- కలసి పనిచేద్దామని ఇరు దేశాల నేతలనిర్ణయం

జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.



2లో..

TV3 CHANNEL
పోలీసుల చేతుల్లో బందీలుగా ఉన్న ఆ ఎనిమిది మందిని
చంపేస్తారా ?
పౌర హక్కుల సంఘం తెలంగాణ..



## కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు
- ఎన్నో ప్రత్యేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన
- విపరీతమైన గాలులు..భూకంపాలను తట్టుకునేలా నిర్మాణం
- భారత్ సహ అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి

వివరాలు 2లో..

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

- 'రూ.25వేల కోట్ల కాంగ్రెస్ అవినీతి ఆరోపణ కేసులో..
- కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పిటిషన్ దాఖలు



వివరాలు 2లో..

## 'టాస్క్' ద్వారా 4,100 మందికి ఉద్యోగాలు

- ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు
- 'టాస్క్' కార్యక్రమాలపై సచివాలయంలో సమీక్ష



2లో..

## కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఊరట

- ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- తొక్కిసలాటతో తమకు సంబంధం లేదని కేఎస్‌సీఏ వెల్లడి

## బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్

### అదో దెయ్యాల రాజ్యసమితి

### కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం

- ఫామ్ మౌస్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్ విమర్శలు
- గంధమల్ల రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేదు
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు
- తిరుమలలాగా యాదగిరి గుట్ట అభివృద్ధి
- యాదగిరి గుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

గంధమల్ల రిజర్వాయర్‌ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు.



2లో..

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్న చోటే జి+3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
- గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని. అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.



**హైదరాబాద్, నినాదం:**

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్ర వారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

## కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే

### ప్రాజెక్టు రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే
- కెబినెట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడారు.

## బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం

### ఏపీ గోదావరి, కృష్ణా జలాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా

- అబద్ధాలతో కాలం గడుపుతున్న సీఎం, మంత్రులు
- కేంద్రంతో పోరాటం చేయకుండా సైలెంట్ అయ్యారు
- ఉద్యోగులకు డీఏపై కెబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

2లో..



అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందని హరీష్ రావు తెలిపారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడిరగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్టాన్రికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు.



## ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

5లో..

- ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి
- ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

## దాశరథి శత జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోంది



12లో..

- రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం
- వానాకాలం వచ్చినా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయరా
- రేషన్ షాపుల్లో ప్రజలు పడుతున్న వెతలను తీర్చాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ ప్రతినిధి నినాదం

## నీట్ - 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

2లో..

- ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
- వాయిదాను అంగీకరించిన సుప్రీం

## మలయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం



తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ



శ్రీనగర్,జూన్6(నినాదం):
ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది.

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,జూన్ 6(నినాదం):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.





## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

న్యూఢిల్లీ, నినాదం:
జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్‌లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జీ7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.

## కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌కు ఊరట

బెంగళూరు, నినాదం:
బెంగళూరు తొక్కిసలాటకు సంబంధించి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం, ఈవెంట్ ఆర్గనైజర్ డీఎన్ఏ ఎంటర్-టైన్‌మెంట్‌తో పాటు-కేఎస్‌సీఏపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ కేఎస్‌సీఏ న్యాయస్థానాన్ని ఆశ్రయించా.. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ ఇచ్చింది.ఐపీఎల్ 2025 ఛాంపియన్ గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు- విజయోత్సవ ర్యాలీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటతో తమకు ఎలాంటి సంబంధం లేదని కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడిరచింది. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం, ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ నిర్వాహకుల తీరు వల్లే కొనసాగిందన్నారు. అభిమానులను కట్టడి చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు.. వారు చేసిన పొరపాటుకు కేఎస్‌సీఏపై కేసులు పెట్టడం తగదని విమర్శించింది. దీనిపై కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే, ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీతో తమకు ఎలాంటి సంబంధం లేదని కేఎస్‌సీఏ వెల్లడించింది.

### పోలీసుల చేతుల్లో బందీలుగా ఉన్న
## ఆ ఎనిమిది మందినీ చంపేస్తారా ?
### - పౌర హక్కుల సంఘం తెలంగాణ..

హైదరాబాద్, నినాదం:
చత్తీస్గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్ట్ నాయకులు బండి ప్రకాష్,SZC నాయకుడు పాపారావు, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల కు పోలీసులు ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే కోర్ట్ లో హాజరు పరచాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ.. డిమాండ్ చేసింది. ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోని ఒక గ్రామంలో నిన్న మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ మెంబర్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబెర్ మైలారపు ఆడేళ్ళు @ భాస్కర్, బండి ప్రకాష్,SZC నాయకుడు పాపారావు, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీతు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల ను పోలీసులు ప్రాణాలతో పట్టు కొన్నారు. నిన్న సుధాకర్ ను ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. అలాగే ఈరోజు సాయంత్రం భాస్కర్ ను కూడా ఎన్కౌంటర్ పేర్న హత్య చేశారు. ఇంకా వారి అదుపులోని బండి ప్రకాష్, మిగతా మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరున హత్య చేసే ప్రమాదముంది, వారికి ఎలాంటి హాని తల పెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తున్నది . ప్రాణాలతో దొరికిన దొరికిన మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరా హతమార్చడం రాజ్యాంగ విరుద్ధం చట్ట వ్యతిరేకం.దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, ,ప్రతిపక్ష పార్టీలు దీన్ని ముక్త కంఠం తో ఖండించాలని కోరుతున్నాం. మావోయిస్ట్ పార్టీ ప్రకటించినట్లు గా కేంద్ర ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి,మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేసింది.

## నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

న్యూఢిల్లీ, నినాదం:
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది.

## మళయాళ నటుడు చాకో కారుకు ప్రమాదం
### తమిళనాట ప్రమాదంలో తండ్రి మృతి

చెన్నై : ప్రముఖ మలయాళ నటుడు, దసరా సినిమా విలన్ షైన్ టామ్ చాకో కుటుంబం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం వారు ప్రయాణిస్తున్న కారు ఓ లారీని ఢీకొట్టింది. తమిళనాడులోని పాలకోట్టాయ్ సమీపంలో ఉదయం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాకో తండ్రి అక్కడికక్కడే చనిపోయాడు. చాకో, చాకో తల్లి తీవ్రంగా గాయపడ్డారు. కారు డ్రైవర్, చాకో తమ్ముడికి కూడా గాయాలు అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ‘టాస్క్’ ద్వారా 4,100 మందికి ఉద్యోగాలు:



ఈ విద్యా సంవత్సరంలో కనీసం 6 వేల మంది నిరుద్యోగులకు ఆధునాతన సాంకేతిక శిక్షణ అందించి ప్లేస్ మెంట్స్ కల్పించేలా భారీ లక్ష్యం నిర్దేశించుకోవాలని తెలంగాణా అకాడెమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) అధికారులను ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన ‘టాస్క్’ చేపడుతున్న కార్యక్రమాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో 4100 మంది ఉద్యోగాలు పొందడంలో టాస్క్ క్రియాశీలకంగా వ్యవహరించడం పట్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. నిరుద్యోగులకు, విద్యార్థులకు నైపుణ్యాలను అందించడంలో టాస్క్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా ఆయా స్కిల్స్ లో శిక్షణ అందించి ఉద్యోగాలు పొందడంలో సాయం చేస్తోందని చెప్పారు. గడచిన ఏడాది కాలంలో టాస్క్ సంస్థ రికార్డు స్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. “21 జిల్లాల్లోని 148 కళాశాలు, పలు కంపెనీల ప్రాంగాణాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో 4100 మంది ప్రతిభావంతులు ఉద్యోగాలు పొందడంలో టాస్క్ కీలక పాత్ర పోషించింది. వెరిస్క్ ఎనలైటిక్స్ అనే అమెరికన్ కంపెనీ హైదరాబాద్ క్యాంపస్ కోసం ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజితో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకుంది. ఉద్యోగాలు సాధించిన మొత్తం 4100 మందిలో, కనీస వార్షిక ప్యాకేజి రూ.2.4 లక్షలు. హ్యూండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42 మందికి శిక్షణ అందించి ఉద్యోగాల్లో నియమించుకుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ (యుబిఎస్) రూ.6 లక్షల వార్షిక ప్యాకేజితో 63 మందిని రిక్రూట్ చేసుకుంది. 1M1B (వన్ మిలియన్ ఫర్ వన్ బిలియన్) ఫౌండేషన్ తెలంగాణాలో ఏర్పాటు చేసిన గ్రీన్ స్కిల్స్ అకాడెమీ ద్వారా మేడ్చెల్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల నుంచి 7,000 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు ఐక్యరాజ్య సమితి 2024 డిసెంబర్ లో న్యూయార్క్ లో నిర్వహించిన గ్లోబల్ సదస్సుకు హాజరయ్యారు. అంగ వైకల్యం ఉన్న యువతకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చి ఉద్యోగాలు పొందేలా సాయపడేందుకు, ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు టాటా ట్రస్ట్ తో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద మూడేళ్ల పాటు టాటా సంస్థ శిక్షణ కార్యక్రమాలు చేపడుతుంది. యనిమేషన్, గేమింగ్, విఎఫ్ ఎక్స్, కామిక్స్ లో యువతకు 3 ఏళ్ల పాటు శిక్షణ ఇచ్చేందుకు ట్వాగా (Tvaga) అనే సంస్థతో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే మూడేళ్లలో XR monk అనే కంపెనీ ద్వారా 10 వేల మంది విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ, మిక్స్ డ్ రియాలిటీ లో అత్యాధునిక శిక్షణ కోసం ఎంఓయూ చేసుకుంది. మొదటి విడతగా 500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ ఏఐ టూల్స్ వినియోగంలో వర్క్ షాప్ నిర్వహించింది”.

## కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే



హైదరాబాద్,జూన్ 6(నినాదం):
కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ- గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ- ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె-క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడిరచారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. ’మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు’ అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది.


## బీఆర్ఎస్ కాదు..అది డీఆర్ఎస్

భువనగిరి,జూన్6(నినాదం):
పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు

పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు. ఇటీవల క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి+3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఎ పరిధిలోగల చెంచు, కొలం, తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఇండ్లకు తక్షణమే లబ్దిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని , దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.

# బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం



సిద్ధిపేట,జూన్ 6(నినాదం):
అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడిరది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడ లేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT KUSHAIGUA

I.A No 86 of 2022

IN

O. S NO. 1523 OF 2011

Between

Smt. Santosh joshi ....Petitioner/plaintiff

And

Sri Ghanshyam purohit and other's ... Respondent/defendant's

To,

1.Ganshyam purohit R/o 2-4-55/1 hanuman tekdi machabolaram secunderabad 500010

2.Ramkrishna purohit R/o 17-61/1 sri ram nagar colony bolaram secunderabad 500010

Please take notice that the petitioner named above as file the above application for restoration of the suit under order 9 rule 9 of CPC.

Your herby directed to appear before the above said court on 25/6/2025 at 10.30 am.either in person or through consel,failing which the matter will be decided in your absence as per law

By order of the court

K. Mohan

K. Swati

Advocates

counsel for petitioner

# ముస్లిం సోదరులకు పాలిథిన్ కవర్లను పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్ దంపతులు



హైదరాబాద్ జూన్6 (నినాదం న్యూస్) : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, INTUC రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ లోని వారి నివాసం వద్ద ముస్లిం సోదర సోదరిమణులకు పాలిథిన్ కవర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై జంతు వ్యర్థాలను పరిసరాల్లో పడేయకుండా పాలిథిన్ కవర్లలో పెట్టి రోజువారీగా చెత్త సేకరించే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, దీని ద్వారా ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీ ఈ వెంకటేష్, ఇతర శానిటేషన్ సిబ్బంది, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ జూన్6 (నినాదం న్యూస్) : బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్. త్యాగం సహనం ఈ పండుగ ఇచ్చే సందేశాలు. అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. అల్లా అనుగ్రహం, మహ్మద్ ప్రవక్త ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని డిప్యూటీ మేయర్ అభిలాషించారు.

దమ్మాయిగూడలో

# యువతి అదృశ్యం



జవహర్ నగర్, జూన్6 (నినాదం న్యూస్): ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయి గూడలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం దమ్మాయిగూడ లోని సాయిబాబా నగర్ లో కంకు కోళ్ల శివరామకృష్ణ భార్య కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. గత నెల 30వ తేదీన మెట్టుగూడలో బంధువుల వివాహానికి శివరామకృష్ణ కుటుంబ సభ్యులతో హాజర్ వచ్చారు. ఈ క్రమంలో తన కూతురు బిందు( 17) వాష్ రూమ్ కి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బిందు ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసు కున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- పిల్లలను ప్రైవేటు బడులకు పంపించి, ఒత్తిడికి గురి చేయొద్దు
- ప్రధానోపాధ్యాయులు రామారావు



చేవెళ్ల జూన్ 06( నినాదం న్యూస్): ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని మండలంలోని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంతారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని కోరారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, బుచ్చిబాబు, హైమావతి, హని, రేష్మా, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కీసర స్నేహ కాలనీలో విగ్రహ ప్రతిష్ట



కీసర ప్రతినిధి, జూన్ 06, (నినాదం న్యూస్) : మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర గ్రామంలో శ్రీ మరియమ్మ దేవాలయంలో మొదటి రోజు విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమం భాగంగా ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కీసర శ్రీనివాస్, కీసర ఇన్స్పెక్టర్ వెంకటేష్ , కీసర మాజీ ఎంపీటిసి, మాజీ ఉపసర్పంచ్ భేలిదే రమేష్ గుప్తా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహా సభ సభ్యులు, కీసర మాజీ సర్పంచ్, కీసర సీత రామచంద్ర స్వామి ఆలయ చైర్మన్ మాధురి వెంకటేష్ ముదిరాజ్, కీసర ముదిరాజ్ సంగం జనరల్ సెక్రటరీ, కీసర మాజీ వార్డు మెంబెర్ రగుల రమేష్ ముదిరాజ్, పండుగ రాజలింగం ముదిరాజ్, కీసర అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు ఎర్ర సాయిలు, తమిళ్ శివరాజ్, గుర్రం శ్రీధర్ రెడ్డి, కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్‌రెడ్డి చొరవతో బోరెవెల్, డ్రైనేజీ పనులు ప్రారంభం



కుత్బుల్లాపూర్, జూన్ 6 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రాజీవగాంధీ నగర్ లో ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ లో నీరు లేక, రాజీవగాంధీనగర్ లో డ్రైనేజీ లేక బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెలలో కలిసి సంప్రదించగా వారి సమ్యస్యపై స్పందించి కమిషనేర్ తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా బోరెవెల్, డ్రైనేజీ పనులు మంజూరు చేయించి శుక్రవారం హనుమంత రెడ్డి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సాయి రాజు, శ్రీనివాస్, సిద్దనోల్ల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రోళ్ల విష్ణు, సన్నీ, విజయ్, అలీ, ఫరీద్, మొహమ్మద్ మాజీబ్, మొహమ్మద్ షకీల్, సురేష్, భూమి రాజ్, ఎర్రోళ్ల యేసు, శంషుద్దీన్, పవన్, శివ, నిరంజన్, మూలాన, ఎండి పరమేష్, టీ సన్నీ పాల్గొన్నారు.

# ఓరల్ డెంటల్ హెల్త్ క్యాంపు విజయవంతం



మేడ్చల్ మల్కాజిగిరి, జూన్6 (నినాదం న్యూస్): జిల్లా జవహర్‌నగర్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఉన్నత భారత్ కార్యక్రమం భాగంగా ప్రభుత్వ పథకాలను సాంకేతికంగా మెరుగుపరిచే లక్ష్యంతో పౌరుల మౌఖిక ఆరోగ్య అవసరాలను తీర్చే ఉద్దేశంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఒక-రోజు ఓరల్ డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజిగిరిలో డెంటల్ సర్జన్ డాక్టర్ పి వినోద్ అధ్యక్షతన నిర్వహించగా డాక్టర్ మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య నిపుణులు ప్యారామెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపారు. ఈ శిబిరంలో మొత్తం 110 మంది రోగులు దంత, మౌఖిక ఆరోగ్య సేవలను పొందారు. మల్కాజిగిరి డివిజన్ ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభా మల్కాజిగిరి పీహెసీ సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో

# ప్రైవేటు ఉద్యోగి మృతి



జవహర్ నగర్, జూన్ 6 (నినాదం న్యూస్): విధులు ముగించుకొని బాలాజీ నగర్ నుంచి కౌకూర్ కు వస్తుండగా ఫైరింగ్ కట్ట సమీపంలో వేగంగా నడుపుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాల పాలైన ఓ ప్రైవేట్ ఉద్యోగి మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకారం. కౌకూర్ భరత్ నగర్ ధరణి ఎంక్లేవ్ లో కే. ధనుష్ కుమార్(30) భార్య అఖిల కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. ధనుష్ కుమార్ ఐసిఐసిఐ బ్యాంకు లోన్ రికవరీ ఏజెంట్గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం వీధుల్లో భాగంగా కీసరకి వెళ్లి ఇంటికి ప్రయాణం అవ్వగా బాలాజీ నగర్ ఫైరింగ్ కట్ట సమీపంలోకి వస్తుండగా యాప్రాల్ నుంచి అతివేగంగా వస్తున్న స్విఫ్ట్ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది .దీంతో ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిపోయిన ధనుష్ కుమార్ తలకు తీవ్ర గాయాలపాలై రక్తస్రావం అయింది. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి అంబులెన్స్ కు ఫోన్ చేయగా క్షేతగాత్రుడిని మల్కా జ్గిరి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ధనుష్ కుమార్ ను డాక్టర్లు పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు యజమాని అనురాగ్ కిషోర్ వర్మపై మృతుడు భార్య అఖిల జవహర్ నగర్ పోలీస్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE కార్పొరేట్ ఆఫీస్ : "167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015.

అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు/ చిరునామా

AP-KUR-KURL-A000000708 & CO/CPC/CPCO/A000000250. 1. శ్రీ బాణాల శ్రీకాంత్ రెడ్డి తండ్రి బి.తిమ్మా రెడ్డి 2. శ్రీ బి.తిమ్మా రెడ్డి తండ్రి బి. గోవిందు రెడ్డి 3. బి.సుభద్రమ్మ తండ్రి పి.తిమ్మా రెడ్డి. నివాసం ఇం.నెం. 1-109, బట్లదిన్నె, వేముల, ఇటిక్యాల (మం) మహబూబ్ నగర్ జిల్లా-509128 / డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 09.02.2025 & రూ. 9,82,362/- / స్వాధీనం చేసుకున్న తేది: 05.06.2025

ఆస్తి వివరణ : మహబూబ్‌నగర్ ఆర్.ఓ, గద్వాల ఎస్.ఆర్.ఓ, తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలం, రాజోలి గ్రామం మరియు జి.పి. సర్వే నెం. 40 & 42లో 484 చ.అ.లు మరియు 149.3 చ.గ.ల విస్తీర్ణం అస్సెస్‌మెంట్ నెం.5880 ఇం.నెం.17/129/5 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.66, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.64.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

సం/- అధీకృత అధికారి

తేది: 07.06.2025, ప్రదేశము : తెలంగాణ

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క చట్టం నెం. 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్. వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఖాతా నెం. & రుణగ్రహీతల పేరు/ చిరునామా

1. శ్రీ కోమటిరెడ్డి వినోద ...రుణగ్రహీత ఇ.నెం: 28, 29/2, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 500014. 2. శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి ...సహ-రుణగ్రహీత, ఇ.నెం. ఫ్లాట్ నగర్ నెం. 303, హైకాన్ ఎక్సోటికా అపార్ట్‌మెంట్, శ్రీనివాస్ నగర్, జయభేరి పార్క్ దగ్గర, కొంపల్లి, కె.వి. రంగారెడ్డి, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 500014. మరియు సర్వే నంబర్: 87, 88, 90, 91, 93, 95, 338, మరియు 354 ఫ్లాట్ నంబర్: 371, మైధినాపుర, కొండపాక, హిడెన్ కాజిల్ రిసార్ట్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502301. / రుణ నెం. AP/WGL/SDPH/A0000000203 / డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 27.05.2024 & రూ. 22,60,446/- / భౌతిక స్వాధీనతా తేది: 04.06.2025 / రావలసిన బకాయి మొత్తం: రూ. 05.07.2025 నాటికి రూ. 27,37,154/-

ఆస్తి వివరణ: చేర్యాల్ రిజిస్ట్రార్ సబ్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్రం-502301, సిద్దిపేట జిల్లాలోని కొండపాక మండలంలోని మెధినాపూర్ గ్రామం వద్ద గల 502.45 చ.అ.ల ప్లింత్ ఏరియా (స్లాబ్ ఏరియా 635.5 చ.అ.లు) సర్వే నెం.లు 87, 88, 90, 91, 93, 95, మరియు 338లో 133.33 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 370లో ఇ.నెం. 3-90 గల నిర్మాణంలో ఉన్న గృహము యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 363, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 369, దక్షిణం: ప్లాట్ నెం. 371.

1. శ్రీ కోమటిరెడ్డి వినోద ...రుణగ్రహీత ఇ.నెం: 28, 29/2, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, మేడ్చల్-మల్కాజిగిరి, కొంపల్లి, జయభేరి పార్క్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 500014. 2. శ్రీ కోమటిరెడ్డి రామ్ రెడ్డి ...సహ-రుణగ్రహీత, ఫ్లాట్ నగర్ నెం. 303, హైకాన్ ఎక్సోటికా అపార్ట్‌మెంట్, శ్రీనివాస్ నగర్, జయభేరి పార్క్ దగ్గర, కొంపల్లి, కె.వి. రంగారెడ్డి, మంత్రీస్ రెసిడెన్సీ, కొంపల్లి, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 500014. మరియు సర్వే నంబర్: 87, 88, 90, 91, 93, 95, 338, మరియు 354 ఫ్లాట్ నంబర్: 370, కొండపాక మండలం మధినాపుర, తెలంగాణ-502103, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502103. / రుణ నెం. AP/WGL/SDPH/A000000029 / డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 27.05.2024 & రూ. 23,17,051/- / భౌతిక స్వాధీనతా తేది: 04.06.2025 / రావలసిన బకాయి మొత్తం: రూ. 05.07.2025 నాటికి రూ. 29,79,665/-

ఆస్తి వివరణ: చేర్యాల్ రిజిస్ట్రార్ సబ్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్రం-502301, సిద్దిపేట జిల్లాలోని కొండపాక మండలంలోని మెధినాపూర్ గ్రామం వద్ద గల 502.45 చ.అ.ల ప్లింత్ ఏరియా (స్లాబ్ ఏరియా 635.5 చ.అ.లు) సర్వే నెం.లు 87, 88, 90, 91, 93, 95, మరియు 338 మరియు 354లో 133.33 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 371లో ఇ.నెం. 3-92 గల నిర్మాణంలో ఉన్న గృహము యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 362, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 370, దక్షిణం: ప్లాట్ నెం. 372.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉండును.

తేది: 07.06.2025

ప్రదేశము : కరీంనగర్

సం/- అధీకృత అధికారి

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



बैंक ऑफ़ इंडिया Bank of India BOI

ఖైరతాబాద్ బ్రాంచ్ గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924.

డిమాండ్ నోటీస్

తేది: 04.06.2025న పంపిన 13(2) నోటీసు తిరిగి వచ్చినది. కావున ప్రతికా ప్రచురణ ద్వారా తెలియజేస్తున్నాము.

దిగువ వారికి, 1. శ్రీ నిరీక్షణ్ బాబు పాదముత్తం 49-128/10/9 ఎ ఎఫ్ 302 పుష్పా ఎన్‌క్లేవ్ కల్పనాస్టి, కుతుబుల్లాపూర్ విటిసి, చింతల్ పిఓ. హెచ్‌ఎంటి టౌన్‌షిప్ హైదరాబాద్- 500054. శ్రీ నిరీక్షణ బాబు పాదముత్తం ఇం.నెం. 1-6-287/287, జమిస్తాన్‌పూర్, ముషీరాబాద్, హైదరాబాద్. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని రూ.63,00,000/-. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
|---|---|---|
| టర్మ్‌లోన్ (860975110000599) | 63,00,000/- | రూ.63,91,872.42/- + సాలుకు 10.25% వంతున 29.05.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా. |
| మొత్తం | 63,00,000/- | |

2. బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ అస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
1) హైదరాబాద్ (పిటిఐ నెం. 1150105582), ముషీరాబాద్, జమిస్తాన్‌పూర్ వద్ద ఉన్న 140.44 చ.గ.లు లేదా 117.4 చ.మీ.ల విస్తీర్ణము గల భూమితో పాటు 996 చ.అ.ల కట్టుబడి ప్రదేశము కలిగిన మున్సిపల్ నెం. 1-6-287/2/1 గల గృహము యావదాస్తి యొక్క చట్టబద్ధ తనఖా. సరిహద్దులు: ఉత్తరం: ఇం.నం. 1-6-287/1/1, దక్షిణం: ఇం.నం. 1-6-287/2, శ్రీమతి బొజ్జ మంజులకు చెందినది, తూర్పు: 20-0 వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి 29.05.2025 నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు రూ.63,91,872.42/- (రూపాయలు అరవై మూడు లక్షల తొంభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) మరియు సాలుకు 10.25% వంతున తదుపరి వడ్డీ + 29.05.2025 నుండి వర్తింపుతో నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన టర్మ్‌లోన్ ఖాతాలోని ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగీక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
6. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
7. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
8. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
9. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 30.05.2025

ప్రదేశం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి

ఖైరతాబాద్ బ్రాంచ్


# లారీ ఢీకొని యువకుడు మృతి

- దామరగిద్ద గేటు సమీపంలో ఘటన



చేవెళ్ల జూన్ 06 (నినాదం న్యూస్): లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల పోలీసులు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం తేదీ 06.06.2025 రోజున దాదాపు రాత్రి 1 గంటల సమయంలో హర్షవర్ధన్ తండ్రి మోహన్ సింగ్ వయస్సు 19 సంవత్సరాల విద్యార్థి, వికారాబాద్ నివాసి, తన యమహా బైక్ పైన Br. No. TS-34-F2666 గల బైకు పైన హైదరాబాద్ నుండి చేవెళ్ల మండలం దామరగిద్ద గేటు సమీపంలో వికారాబాద్ నుండి చేవెళ్ల వైపు వస్తున్న లారీ నం. NL-01-AA-1854 గల లారీ, డ్రైవర్, పప్పు సింగ్ తండ్రి భావి సింగ్ ఉత్తర ప్రదేశ్ చెందిన లారీని అతివేగంగా నడిపి బైకును ఢీకొట్టగా హర్షవర్ధన్ తలకు తీవ్ర గాయాల పాలవగా, శరీర భాగాలు శరీర భాగాలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.


बैंक ऑफ़ इंडिया Bank of India BOI

ఖైరతాబాద్ బ్రాంచ్ గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924.

డిమాండ్ నోటీస్

తేది: 04.06.2025న పంపిన 13(2) నోటీసు తిరిగి వచ్చినది. కావున ప్రతికా ప్రచురణ ద్వారా తెలియజేస్తున్నాము.

దిగువ వారికి, శ్రీమతి సక్కు బాయి కాసాని, ఇం.నెం. 6-5-139/1, రాజు కాలనీ రోడ్ బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ భారతదేశం, 500042. శ్రీ కృష్ణ కాసాని తండ్రి కాసాని నర్సింగ్ రావు ఇం.నెం. 6-5-139/1, రాజు కాలనీ రోడ్ బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ భారతదేశం, 500042. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని రూ.25,29,000/-. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
|---|---|---|
| గృహ రుణము (860975110000389) | Rs.5,29,000/- | రూ.2,41,637 + సాలుకు 8.95% వంతున 29.05.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా. |
| ఆస్తి రుణము (860962610000165) | Rs.20,00,000/- | రూ.12,29,435.91 + సాలుకు 9.45% వంతున 29.05.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా. |

2. బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి, బాలానగర్ మండలం, బాలానగర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 95లోని 84 చ.గ.లు లేదా 70.22 చ.మీ.ల విస్తీర్ణము గల 200 చ.అ.ల ఎసిసి రూఫింగ్ కట్టుబడి ప్రదేశము కలిగిన ఇంటి నెం. 6-139/1 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: వెంకటేశం మరియు సాయిలు ఇల్లు, పశ్చిమం: శ్రీమతి స్వర్ణలత ఇల్లు.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి 29.05.2025 నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు రూ.2,41,637 మరియు సాలుకు 8.95% వంతున తదుపరి వడ్డీ + 29.05.2025 నుండి వర్తింపుతో నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన గృహ రుణ ఖాతా (860975110000389)లోని ఖర్చులతో మరియు రూ.12,29,435.91 మరియు సాలుకు 9.45% వంతున తదుపరి వడ్డీ + 29.05.2025 నుండి వర్తింపుతో నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన గృహ రుణ ఖాతా (860962610000165)లోని ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటీసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగీక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 30.05.2025

ప్రదేశం: హైదరాబాద్

బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి

ఖైరతాబాద్ బ్రాంచ్



यूनियन बैंक Union Bank of India A Government of India Undertaking

మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690) మహబూబ్‌నగర్ రీజియన్, డోర్ నెం. 18-704, అశోక్ నగర్, మిర్యాలగూడ-508207. ఫోన్: 9885020290.

Ref: 56690/SARFAESIA/AuctionNotice/33516420/5/2025-26 Date:04.06.2025

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1) క్రింద వేలంకు సంబంధించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం యొక్క నియమ నిబంధనలు

(1) రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: 1) రుణగ్రహీత: కోడిరెక్క కవిత భర్త కోడిరెక్క ఆనంద్, చిరునామా-1: ఇం.నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభ నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్ నెం. 8885146462. చిరునామా-2: కేరాఫ్ కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపహాడ్ గ్రా॥, మిర్యాలగూడ మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207. 2) 1. సహ-దరఖాస్తుదారు/కోఆబ్లిగెంట్/హామీదారు: శ్రీ కోడిరెక్క ఆనంద్ తండ్రి కె ముసలయ్య, చిరునామా-1: ఇం.నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభ నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్ నెం. 8885146462. చిరునామా-2: కేరాఫ్ కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపహాడ్ గ్రా॥, మిర్యాలగూడ మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207. 2. సహ-దరఖాస్తుదారు/కోఆబ్లిగెంట్/హామీదారు: శ్రీ పైల దుర్గారావ్ తండ్రి పి అప్పారావ్, హోదా: జూనియర్ అసిస్టెంట్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ. చిరునామా-1: ఇం.నెం. 19-11203, వినోభ నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, చిరునామా-2: ఇం.నెం. 19-1128, వినోభ నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్ నెం. 9963657077. 3. శ్రీమతి కోడిరెక్క ఆనంద్ తండ్రి కె ముసలయ్య యొక్క చట్టపరమైన వారసులు, చిరునామా-1: ఇం.నెం. 19-1199 (కొత్తది), 19-34 (పాతది), బ్లాక్ నెం. 19, వినోభ నగర్, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207, మొబైల్ నెం. 8885146462. చిరునామా-2: కేరాఫ్ కవిత పై యాష్ బ్రిక్ ఇండస్ట్రీ, ప్లాట్ నెం. 239, శ్రీనివాస నగర్, తుంగపహాడ్ గ్రా॥, మిర్యాలగూడ మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508207.

2. అమ్మబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి యొక్క షెడ్యూల్-1

శ్రీ కోడిరెక్క ఆనంద్ తండ్రి కె ముసలయ్య కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, వినోభ నగర్, బ్లాక్ నెం. 19, సర్వే నెం. 724లో 70.50 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 58.93 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస ఇం.నెం. 19-34 (పాతది), ఇం.నెం. 19-1199 (కొత్తది) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12'-0" అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఆనంద్ యొక్క స్థలం, ఉత్తరం:10'-0" అడుగుల వెడల్పు మార్గం, దక్షిణం: ఎన్ భాస్కర్ యొక్క ఇం.నెం. 19-200.

ఆస్తి యొక్క షెడ్యూల్-2

శ్రీ కోడిరెక్క ఆనంద్ తండ్రి కె ముసలయ్య కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508207, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పోస్ట్ & మం॥, వినోభ నగర్, బ్లాక్ నెం. 19, ఇం.నెం. 19-34 (పాతది), ఇం.నెం. 19-1199 (కొత్తది) సర్వే నెం. 724లో 60.50 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 50.57 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కె విద్యాసాగర్ & ఎన్ భాస్కర్ యొక్క స్థలములు, పడమర: ఎం వెంకటనర్సు యొక్క ఇల్లు, ఉత్తరం: 12'-0" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పేరం అన్నమ్మ యొక్క ఇం.నెం. 19-1203.

| | | |
|---|---|---|
| 3. వేలం తేది & సమయం | 15.07.2025న మ. 12.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు (ప్రతి 10 ని॥లకు ఒకసారి అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ-వేలం వెబ్‌సైట్: https://ebkray.in | |
| 4. ఏ పూచీకత్తు రుణం వసూలు కొరకు స్థిరాస్తి పూచీకత్తు ఆస్తి విక్రయించబడుతుందో, అట్టి పూచీకత్తు రుణం వివరములు | ఖాతా నెం. 566905010000101 & 0566906110000002, తేది: 31.03.2025 నాటికి మొత్తం బకాయిలు: రూ. 23,37,082/- + వడ్డీ & ఇతర చార్జీలు | |
| 5. ఆస్తి/ఆస్తుల రిజర్వు ధర ఈ మొత్తం కంటే తక్కువగా ఆస్తి విక్రయించబడదు. | ఆస్తి నెం. 1 కొరకు రిజర్వు ధర (రూ.లలో) | ఆస్తి నెం. 2 కొరకు రిజర్వు ధర (రూ.లలో) |
| | రూ. 11,12,650/- | రూ. 3,06,000/- |
| 6. చెల్లించవలసిన బయానా | ఆస్తి నెం. 1 కొరకు బయానా (రూ.లలో) | ఆస్తి నెం. 2 కొరకు బయానా (రూ.లలో) |
| | రూ. 1,11,265/- | రూ. 30,600/- |

7.1 రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్/వెబ్‌సైట్: https://ebkray.in ద్వారా 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో పైన తెలిపిన తేది మరియు సమయానికి నిర్వహించబడును. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు వారి మొబైల్ నెం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ఐడి ఉపయోగిస్తూ https://ebkray.in ద్వారా రిజిస్టర్ చేసుకోవలెను. కాగోరు బిడ్డరు/కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలెను. కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు వెబ్‌సైట్ హోమ్ పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు.
7.2 కెవైసి పరిశీలన: రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను అప్‌లోడ్ చేయవలెను.రిజిస్ట్రేషన్ మరియు అప్‌లోడింగ్ విధానాలు తగినంత ముందుగా పూర్తి చేయవలెను.
7.8 బయానా మొత్తం: కెవైసి పరిశీలన పూర్తి అయిన తరువాత కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులు లాగిన్ కావలెను మరియు బయానా చెల్లించవలెను. బయానా చెల్లింపు కొరకు కాగోరు బిడ్డర్లు/కొనుగోలుదారులకు బయ్యర్‌గా లాగిన్ తరువాత అందులో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యాన్యువల్ ద్వారా గైడ్ చేయబడుతారు. పేమెంట్ గేట్‌వే ద్వారా చెల్లించవచ్చును మరియు వ్యాలెట్‌లో సదరు మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మరియు చలాన్‌లు కల్పించడం ద్వారా కూడా చెల్లించవచ్చును. నిర్ణీత కాలవ్యవధిలోగా తగినంత ముందుగా చెల్లించవలెను. ఒకవేళ అవసరమైన బయానా మొత్తాన్ని బయ్యర్ వ్యాలెట్‌లో లేనట్లయితే వారు పాల్గొనుటకు అనుమతించబడరు.
8. బిడ్డింగ్ విషయంలో బిడ్ పెంపుదల రూ. 25,000/- బహుళ పెంపుదల విలువ ఉన్న సందర్భంలో అత్యధిక బిడ్డు మొత్తంలో లేదా దాని తరువాత బిడ్డు మొత్తంలో రూ. 25,000/- కంటే తక్కువగా ఉండరాదు.
9. అత్యధిక బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారించబడుతుంది మరియు అమ్మకం నిర్ధారణ సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి ఉంటుంది.
10. ఒకసారి వేసిన బిడ్డు రద్దుచేయబడవు లేదా ఉపసంహరించుకోబడవు. ఇందులో పేర్కొన్న ఇ-వేలం యొక్క ఏవైనా నియమ నిబంధనలు పాటించడంలో బిడ్డరు విఫలమైతే బిడ్డరు చెల్లించిన మొత్తం స్వాధీనం చేసుకోనబడును.
11. అధీకృత అధికారిచే ప్రకటించబడిన గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25% (బయానాతో సహా) నగదు/ DD/ RTGS/NEFT/ఇంటర్‌నెట్ ట్రాన్స్‌ఫర్/చెక్ రూపంలో వసూలుకు లోబడి అమ్మకం జరిగిన రోజున వెంటనే లేదా ఆ మరుసటి పని రోజులోగా ఖాతా నెం. 566901980050000లో బ్యాంక్‌కు డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకం ధరలో మిగిలిన 75%ను అమ్మకం నిర్ధారించబడిన 15వ రోజున లేదా అలోగా లేదా 3 నెలలకు మించకుండా సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు కొనుగోలుదారు మధ్య వ్రాత పూర్వకముగా అంగీకరించబడిన అట్టి పొడిగించిన కాలంలోగా డిపాజిట్ చేయవలెను. గెలుపొందిన బిడ్డరుచే అమ్మకం నిబంధన ప్రకారం అమ్మకం ధరలో 25% (15% + బయానా) చెల్లించడంలో విఫలమైతే అతను చెల్లించిన బయానా మొత్తం సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేయబడుతుంది మరియు అంగీకరించిన బిడ్ ఆటోమెటిక్‌గా రద్దు అవుతుంది మరియు విఫలమైన బిడ్డరు ఆ తరువాత అమ్మబడే ఆస్తి మొత్తంపై లేదా అందులో భాగముపై ఎటువంటి క్లయిము చేయలేడు.
12. కన్వేయన్స్ కోసం లీగల్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇతర అనుషంగీక చార్జీలను వర్తించు విధంగా గెలుపొందిన బిడ్డరు భరించవలెను.
13. ఏ కారణం తెలుపకుండా అత్యధిక బిడ్డును అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా అమ్మకాన్ని రద్దు చేయుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియున్నారు.
14. పైన తెలిపిన స్థిర సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "అక్కడ ఏమున్నదో అది మొత్తం" ప్రాతిపదికన అమ్మబడును.
15. అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై తాకట్టు రుణభారములు లేవు అయితే కాగోరు బిడ్డర్లు బిడ్డు దాఖలుకు ముందుగా ఆస్తిపై ప్రభావం చూపించే క్లయిములు/హక్కులు/బకాయిలు/ వేలం వేయబడే ఆస్తి యొక్క టైటిల్, తాకట్టు రుణభారములకు సంబంధించి తమ సొంత స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఆస్తి అమ్ముటకు సంబంధించి ఇ-వేలం ప్రకటన ఎటువంటి బాధ్యత కలిగియుండదు మరియు కలిగి ఉంటుందని భావించరాదు లేదా బ్యాంక్ వినతులకు తావులేదు. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ థర్డ్ పార్టీ క్లయిములు/హక్కులు, బకాయిలకు ఏ విధముగాను బాధ్యులు కారు.

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశము: మిర్యాలగూడ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది: 04.06.2025

మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL ID: 56690)

## పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

సంపాదకీయం

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుఊ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం



అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృథాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండిరచడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండిరచకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండిరచుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

## పత్తి సాగుకే రైతుల మొగ్గు

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో ఏటా పత్తి సాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు.వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో



సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబోమంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

# ఉపాధిరంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

### పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం - ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం

**న్యూఢిల్లీ, (నినాదం):** వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి. బహుళ జాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండిరచినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండిరచినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచు కుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ



క్రమంలో విదేశాలకు ఎగుమతి చేసేలా భారీగా పంటలు పండిరచగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగ లదు. అలా పంటలు పండిరచే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం : సబ్సిడీపై విత్తనాల సరఫరా

గుంటూరు : ఈ ఏడాది ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం జరుగుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు ఖరీఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. తొలకరి జల్లులు కురవగానే వరిసాగు చేసే పొలాల్లో పచ్చి రొట్టె ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీ వ్యవసాయ శాఖ చేపట్టింది. పిల్లి పెసర, జనుము, జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగుకు అన్నదాతలు దుక్కులు దున్ని పొలాలను సిద్ధం చేస్తున్నారు. తొలకరి జల్లులు కురవగానే సాగు ఆరంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణలో నిమగ్నమయ్యారు. కోటి ఆశలతో రైతులు పంటల సాగుకు సమయత్తమయ్యారు.గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది. సకాలంలో వర్షాలు కురవటం, సాగర్ జలాశయం నిండటంతో వరి, పత్తి, మిరప ప్రధాన పంటలు విస్తృతంగా సాగయ్యాయి. ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడిని ప్రార్థిస్తున్నారు. రుతుపవనాలు ప్రభావంతో మే నెలాఖరుకే వర్షాలు మొదలయ్యాయి. అయితే మధ్యలో మళ్లీ వారం రోజుల గ్యాప్ వచ్చింది.ఈయేడు భార వర్షపాతం నమోదు అవుతుందని వాతావరణశాఖ వెల్లడిరచింది. గత ఏడాది జిల్లా అంతట పంటల సాగు ఆశాజనకంగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లలో సాధారణ విస్తీర్ణంలో 90 శాతానికి పైగా ఒక్క ఖరీఫ్‌లో పంటలు సాగు అయ్యాయి. గత ఖరీఫ్‌లో వరి, మిరప సాగు గణనీయంగా పెరిగింది. రబీలో కూడా విస్తృతంగా వరి సాగు చేశారు. పత్తి, అపరాల పంటల సాగు గత ఏడాది గణనీయంగా తగ్గింది. సకాలంలో వర్షాలు కురవటంతో గత ఏడాది జూన్ నెలాఖరుకు పత్తి సాగు ప్రారంభమైంది. ఈ ఏడాది పత్తి, మిరప, వరి విత్తనాలను పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. వర్షాలు కురవగానే పత్తి సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఈ పరిస్థితి కానరావడం లేదు. పత్తి, మిరప విత్తనాలు పంపిణీ చేయాలంటే విత్తన ఒప్పందం తప్పనిసరి. ఈ పక్రియ ఇంకా ఒక కొలిక్కిరాలేదు. దీంతో విత్తన పంపిణీ జరుగుతుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. వరి విత్తనాలు కూడా పంపిణీపై ఇంకా స్పష్టత రాలేదు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఏపీ సీడ్స్ వద్ద విత్తన నిల్వలు లేవు. విత్తన డిమాండ్‌పై మండలాల వారీగా వ్యవసాయ అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. విత్తన సమస్యలు



రైతులను వెంటాడే పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విత్తన నిల్వలపై దృష్టి సారించాలి. అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలు పెట్టారు. వీరి ఆత్రుతను విత్తనాలు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. డిమాండ్ ఉన్న ప్రత్తి విత్తనాల ప్యాకెట్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో రైతులు అదే బీటీ విత్తనం కొనుగోలుకు మక్కువ చూపుతున్నారు.

# కలుషిత ఆహారమే ప్రజారోగ్య సమస్యలకు కారణం !

సురక్షిత ఆహారానికి కేంద్ర బిందువు వైజ్ఞానికశాస్త్రమే. సైన్స్ ద్వారానే కలుషిత ఆహారాన్ని గుర్తించడంతో పాటు దానికి సంబంధించిన వ్యాధులను నివారించడం జరుగుతోంది. ప్రమాదకర బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు, విష రసాయనాలతో కలుషితమైన లేదా అసురక్షితమైన ఆహారం తినడం వల్ల ప్రతి ఏట 600 మిలియన్ల ప్రజలు దాదాపు 200 రకాల రోగాల బారిన పడడం కొనసాగుతున్నది. సురక్షిత ఆహారం ప్రాణాలను కాపాడుతుంది, జబ్బులను నివారిస్తుంది. అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో తీవ్ర ఆహార కొరత వేధిస్తున్న వేళ, కలుషిత ఆహారం ఆ పేదల పాలిట శాపంగా మారుతున్నది. సురక్షిత ఆహారం అందించడం వల్ల ప్రతి ఏట 4.2 లక్షల మందిని, అందులో 40 శాతం వరకు పిల్లల నిండు ప్రాణాలను కాపాడవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

**సురక్షిత ఆహారానికి వైజ్ఞానికశాస్త్రమే పునాది :**

సురక్షిత, కాలుష్య రహిత ఆహార పదార్థాల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస – ప్రపంచ ఆరోగ్య సంస్థ – ఆహార వ్యవసాయ సంస్థలు సంయుక్తంగా ప్రతి ఏట 07 జూన్ రోజున "ప్రపంచ సురక్షిత ఆహార దినోత్సవం (వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. 2025 ప్రపంచ సురక్షిత ఆహార దినం ఇతివృత్తంగా "సురక్షిత ఆహారం – సైన్స్‌తోనే భద్రత (ఫుడ్ సేఫ్టీ – సైన్స్ ఇన్ ఆక్షన్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కలుషిత ఆహార సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన, అసురక్షిత ఆహారం ద్వారా అనారోగ్యాలు, ఆహార భద్రత పట్ల పలు సంస్థల ఏకీకరణ, కలుషిత ఆహార మూలాలను తెలుసుకొని నిరోధించడం, సురక్షిత ఆహారానికి మార్గాలను వివరించడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా వివరించడం జరుగుతుంది. కలుషిత ఆహారాన్ని గుర్తించి నివారించడం, కలుషిత ఆహార కారణ రోగాలను నియంత్రించడంతో మానవ ఆరోగ్యం సంరక్షించబడుతుంది. ఆహార పదార్థాలు కలుషితం కావడానికి మూలాలుగా వ్యవసాయ క్షేత్రాలు, మార్కెటింగ్ మార్గాలు, పర్యాటకం, ఆహార రవాణా, నిల్వ చేయడం, పంపిణీ, వంట పద్ధతులు, శుభ్రత పాటించకపోవడం, అపరిశుభ్ర నీటి వినియోగం, సరిగ్గా ఉడికించకపోవడం, తినే సమయాల్లో చేతులను శుభ్రం చేసుకోకపోవడం లాంటి ప్రధాన అంశాలు గుర్తించబడ్డాయి.

**కలుషితమైనది అసలు ఆహారమే కాదు :**



సురక్షిత ఆహారం కుటుంబ ఆరోగ్యానికి మూలం. అసురక్షితమైనది ఆహారమే కాదని, అది ఒక విషంతో సమానమని తెలుసుకోవాలి. అసురక్షిత ఆహారం రోగాలను, పేదరికాన్ని పెంచి పోషిస్తున్నది. ముఖ్యంగా యుద్ధాలు, సంక్షోభ ప్రదేశాల్లో అన్ని వయస్సుల అభాగ్యులు/వలసదారులు అసురక్షిత ఆహార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్నారు. ఈ గంభీరమైన సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు, ఆహారాన్ని పండించే రైతులు, వ్యాపారులు, విద్యావంతులు, విద్యాలయ యువత, వినియోగదారులు, పంపిణీదారులు ఏకమై పోషకాహార నాణ్యతను కాపాడడానికి తగు చర్యలు తీసుకోవాలి. సురక్షిత, పోషక, చవకైన, నమ్మకమైన ఆహారాన్ని పొందడం ప్రతి పౌరుని కనీస మానవ హక్కు అని గుర్తుంచుకోవాలి. సురక్షిత నాణ్యమైన పోషకాహారానికి మూల సూత్రాలుగా శుభ్రత, సరిగ్గా వండడం, సురక్షిత నీటి వినియోగం, ఆహార పదార్థాల శుద్ధి, సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ ఉంచడం లాంటివి పేర్కొనబడ్డాయి. వైజ్ఞానికశాస్త్రంలోని మైక్రోబయాలజీ, ఫుడ్ టెక్నాలజీ, వాతావరణ వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక వైజ్ఞానిక శాస్త్రం, సామాజిక శాస్త్రాల సమన్వయంతో ఆహార నాణ్యత, పోషక విలువలను కాపాడడానికి కృషి జరగాలి. ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సురక్షిత ఆహారానికి తగు ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న చిన్న చర్యలతో పెద్ద పెద్ద రోగాలకు అడ్డుకట్ట వేయడం జరగాలి. మన ఆరోగ్యం, మనం తీసుకునే ఆహార నాణ్యత పైననే ప్రధానంగా ఆధారపడి ఉంటుందని తెలుసుకోవాలి. మన ఆరోగ్యం, మన చేతుల్లోనే, చేతల్లోనే ఉంటుంది. ఎంత తింటున్నామన్నది ముఖ్యం కాదని, ఏం తింటున్నామన్నదే ప్రధానమని తెలుసుకుందాం. తినే రెండు ముద్దలు సుచిగా, రుచిగా, శుభ్రంగా, సురక్షితంగా ఉండే విధంగా జాగ్రత్త పడదాం. ఆహారాన్ని విషతుల్యం చేయకుండా వివిధ దశల్లో తగిన చర్యలు తీసుకుందాం. "మన సురక్షిత ఆహారమే మన సంపూర్ణ ఆరోగ్యం" అంటూ నినదిద్దాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత బొల్లిముంత

బొల్లిముంత శివరామకృష్ణ (నవంబరు 27, 1920 – జూన్ 7, 2005) అగ్రశ్రేణి అభ్యుదయ రచయిత, ఉపాధ్యాయుడు, హార్మోనిస్టు, నటుడు, గాయకుడు, కవి, కథారచయిత, నవలాకారుడు, బుర్రకథా, హరికథా రచయిత, జర్నలిస్టు, సినిమా రచయిత, అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు, రాజకీయ కార్యకర్త, నిబద్ధత గల కమ్యూనిస్టు నేత. తెలుగు సాహితీ లోకంలో ఆయన నిశ్శబ్ద విప్లవం, మార్క్సిస్టు గాంధీ అని గుర్తింపు పొందారు. 1920 నవంబరు 27వ తేదీన గుంటూరు జిల్లా వేమూరు మండలం, చదలవాడలో మంగమ్మ, అక్కయ్య దంపతులకు జన్మించిన శివ రామకృష్ణ ప్రాథమిక, మాధ్యమిక విద్య తమ స్వగ్రామంలో కొనసాగించి, గుంటూరులో హయ్యర్‌గ్రేడ్ శిక్షణ పూర్తి చేశారు. అక్కడ విద్యార్థి ఉద్యమంతో, ఆ తర్వాత చదలవాడలో ఉద్యోగంలో చేరిన ప్పుడు కమ్యూనిస్టు ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఆ రోజుల్లోనే ఆయన 'దేశం ఏమయ్యేట్టు?', 'వ్యక్తి స్వాతంత్ర్యం' వంటి కథలు రాసి ప్రచురించారు.సంస్కృతాన్ని, సంగీతాన్ని స్వయం కృషితో నేర్చుకున్నారు. రైతులు, వ్యవసాయ కార్మికుల పిల్లలకు విద్యాబోధన చేశారు. బొల్లిముంత 16వ ఏట రచించిన ఏటొడ్డు కథ చిత్రాంగి పత్రికలో అచ్చయ్యింది. అది ఆయన తొలిరచన.1936లో మద్రాసు నుండి వెలువడే 'చిత్రాంగి' పత్రికలో తన తొలి కథ 'ఏటొడ్డు' ప్రచురించారు. 1945లో తన ఉపాధ్యాయ వృత్తిని వదలి వ్యవసాయ కార్మిక సంఘంలో చేరి చల్లపల్లి రాజాకి వ్యతిరేకం గా సాగిన భూపోరాటంలో పాల్గొన్నారు. ఆ పోరాట అనుభవాల తోనే తొలి రాజకీయ నవల మృత్యుంజయులు రాశారు. నగారా అనే పత్రిక నడిపారు. బెంగాల్ కరవుపై బుర్రకథ రాశారు. 'రైతుబిడ్డ' హరికథ రాశారు. పార్టీ పనులమీద తిరుగుతూ మునగాల పరగణాలోని జగ్గయ్య పేటకు వెళ్ళి రావడం జరుగుతూ ఉండేది. అక్కడే తెలంగాణ పోరాటం గూర్చి వినడం ద్వారా ఉత్తేజితుడైన యువకుడు బొల్లి ముంత ఇరవై ఏడేళ్ళ వయసులో 'మృత్యుంజయులు' నవల రాశారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన 1946–51 మధ్య అర్ధ దశాబ్ద కాలం పాటు తెలంగాణ రైతులు సాయుధులై దోపిడీ వర్గాల మీద తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటులో కవులు, రచయి తలు, కళాకారులు ఎంతోమంది భాగస్వా ములయ్యారు. 1946లో తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం ప్రారంభమైతే, సదరు పోరాటానికి తొలి అక్షర రూపంగా, ఆ పోరాటం వస్తువుగా 1947లో 'మృత్యుంజయులు' నవల అచ్చయింది. 1947 అక్టోబరు 25న విడుదల చేశారు. తెలంగాణ ప్రాంత స్థితిగతులను సహజంగా, యథాతథంగా చిత్రించిన ఆ నవల విశేష ఆదరణ పొందింది. నైజాం రాజ్యంలో నాటి పరిస్థితుల్ని, దేశముఖులు, పటేళ్ళ ఆగడాల్నీ: సామాన్య ప్రజలు ముఖ్యంగా గ్రామీణ రైతాంగ ప్రజానీకం అనుభవిస్తున్న కష్టాల్నీ, యువకుల్లో తలెత్తుతున్న తిరుగుబాటు ధోరణుల్నీ అక్షరీకరించి; ఇక్కడి ప్రజల్లో చైతన్యాన్నీ, బైటివారిలో సంఘీభావాన్ని రేకెత్తించి. ఉద్యమ దిశగా జనాన్ని సమాయత్తం చేయడం ఆ నవల రచనా నేపథ్యం. దేశంలో ఇతర ప్రాంతాల్లో రైతులు పంటలు పండించు కున్నందుకు శిస్తులు చెల్లిస్తే, తెలంగాణలో నాడు శిస్తులు కట్టడానికి మాత్రమే పంటలు పడించాల్సిన దుర్భర స్థితిని సహజంగా చిత్రించింది మృత్యుంజయులు నవల. పాలకుల నిరంకుశ పాలనను సహించ లేక, అనుదినం చస్తూ బతకడం కన్నా, భావి తరాల భవిష్యత్తు కోసం చావడానికి సైతం సిద్ధమై, పోరాటంలో నేలకొరిగిన వీరులే మృత్యుంజయులు. నవలలోని ముఖ్య పాత్రలన్నీ పోరాటంలో వీరమరణం పొందడం జరుగుతుంది. తెలంగాణ పోరాట కాలంలో వెలువడిన తొలి నవలగా, ఒక చారిత్రక అవసర నేపథ్యంలో , ప్రజా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే నవలగా తెలుగు సాహిత్యంలో మృత్యుంజయులు నవల సుస్థిర స్థానం పొందింది. ఆ తర్వాత గంగినేని 'ఎర్రజెండాలు', వట్టికోట 'ప్రజల మనిషి', 'గంగు', మహీధర రామ్మోహనరావు 'ఓనమాలు', మృత్యు నీడల్లో', తిరునగరి 'సంగం' వంటి నవలలు వెలువడ్డాయి. బొల్లిముంత క్రమంగా ప్రజారంగాన్ని వదిలి 1960లో మద్రాసు సినిమా రంగంలోకి ప్రవేశించారు. ఆచార్య ఆత్రేయకు ఘోస్ట్ రైటర్‌గా కలిసి ఉంటే కలదు సుఖం, కలిమి లేములు మొదలైన అనేక చిత్రాలకు సంభాషణలు రాశారు. ఆత్రేయ దర్శకత్వంలో రూపొందిన వాగ్దానం చిత్రానికి సహరచయితగా తెరపైకెక్కారు.

# బనకచర్ల కోసం టెండర్ల ఆహ్వానం

**ఆర్థిక వనరుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు**

**త్వరగా అటవీ, పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం**

**ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు**




**అమరావతి, జూన్ 6 (నినాదం) :** త్వరలో పోలవరం - బనకచర్లకు టెండర్లు ఆహ్వానిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో ఆర్థిక వనరుల సమీకరణ కోసం కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే ఏపీ ప్రతిపాదనలు పంపించిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ - పర్యావరణ అనుమతులు, డీపీఆర్ ఆమోదం తదితర అంశాలన్నీ అనుకున్న సమయానికి జరగాలని జలవనరుల శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు సైతం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. హైబ్రీడ్ యాన్యుటీ విధానంలో పోలవరం - బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆయన వివరించారు. శుక్రవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడుతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారు లకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. టెండర్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీతో డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పర్యవేక్షణ అనంతరం టెండర్లు పిలవడం వంటి అంశాలన్నీ జూన్ మాసాంతానికి పూర్తి కావాలని ఆ శాఖ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. జల హారతి కార్పొరేషన్ కింద పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిర్మాణం చేపడుతుండగా.. దీని కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఇప్పటికే ఏర్పాటు-చేశామన్నారు.మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్ల వ్యయం అవుతుందన్నారు. అందులో 50 శాతం అంటే రూ.40,950 ఈఏపీ రుణంగా పొందాలని నిర్ణయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌గా 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు సమకూర్చుకోవాలని.. రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీగా 10 శాతం నిధులు రూ.8,190 కోట్లు.. హ్యామ్ విధానంలో మరో 20 శాతం నిధులు రూ.16,380 కోట్లు-ఖర్చు చేస్తుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు.కృష్ణా - గోదావరి డెల్టాకు తక్షణమే నీరు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాన్ల ముప్పు తప్పేలా పంట కాలం ముందుకు జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 365 రోజులు భూమి పచ్చగా ఉండేలా.. అందుకోసం 3 పంటలు నిరంతరం పండించేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బుడమేరులో పూడిక తొలగించాలని.. ఆ క్రమంలో వాగులో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా పూడిక తీత, ముళ్ల కంపలు తొలగించాలని సూచించారు. శాస్త్రీయంగా వాటర్ ఆడిటింగ్ - వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలన్నారు. పిజియో మీటర్లు, సెన్సర్లు కొనుగోలుకు రూ.30 కోట్లు-కేటాయిస్తున్నట్లు- ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచడం, రిజర్వాయర్లు నింపడం, జల వనరుల సమర్థ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రధానంగా ఈ 3 అంశాలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. భూగర్భ జలాల వివరాలతో బులి-టె-న్లు విడుదల చేయాల్సి ఉందని అన్నారు. సీలేరు నీటిని కృష్ణా డెల్టాకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఇక హంద్రీ నీవా మెయిన్ కెనాల్ వైడనింగ్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. వెలిగొండ స్టేజ్ వన్ పనులు 2026 జూన్ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆర్థిక సాయం కోసం సాస్కిలో పెట్టండన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్ పూల్ మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసినా.. ఆ నీటితో మూడునాలుగేళ్లు కరువొచ్చినా వాటర్ మేనేజ్‌మెంట్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. క్రాప్ ప్యాట్రన్ మార్చి.. తడి- ఆరుతడి పంటల సాగుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జల సంరక్షణ కోసం వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు నిర్మించాలని అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

# చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

**ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు**

**అమరావతి, జూన్ 6 (నినాదం):** ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలానికైనా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.



# బాల కార్మికులను గుర్తించాలి

**అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**



**విజయవాడ, జూన్ 6 (నినాదం) :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బాలలను, కౌమార బాలలను, బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఫోన్:100,1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప కార్మిక కమిషనర్ సి.హెచ్.ఆశారాణి, ఐసిడియస్ పిడి డి. శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ యం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళామండలి డా. వి.కీర్తి, సి ఆర్ ఏ ఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

**శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు, లోకేశ్**

**విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**అమరావతి, జూన్ 6 (నినాదం):** ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండనుంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు-చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా ప్రణాళిక ప్రకారం చర్యలుతీసుకోవడం జరిగిందని.. తిరువూరు, మైలవరం వంటి ప్రాంతాలకు ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# అధికారంలో ఉండగా అన్నీ వెన్నుపోట్లే..

**ఇప్పుడు వెన్నుపోటు అంటూ రాజకీయాలా**

**వైఎస్ జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



**నంద్యాల, జూన్ 6 (నినాదం) :** వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు... మద్య నిషేధం పేరుతో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అంటూ..వైసీపీపై ఎమ్మెల్యే భూమా అఖిల ఫైర్ అయ్యారు.. వైసీపీ వెన్నుపోటు దినంతో ప్రజలకు ఏం మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. నంద్యాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో సొంత సోదరికి వెన్నుపోటు పొడిచారు.. సొంత చెల్లిని, తల్లిని బయటికి గెంటేసి జగన్ వారికి వెన్నుపోటు పొడిచారు.. రైతులకు, రాష్ట్రానికి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీ నాయకులే.. వైసీపీ వెన్నుపోటు పొడిచిందనే ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు.. రఘురామ కృష్ణంరాజును అత్యంత దారుణంగా కొట్టి హింసించి కనీసం మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం కూడా సహకరించలేదు.. అమర్నాథ్ గౌడ్ అనే బాబును అత్యంత దారుణంగా పెట్రోల్ పోసి అంటించి చంపినప్పుడు ఏం చేసింది వైసీపి అని ఆమె ప్రశ్నించారు. ఏ రోజు అసెంబ్లీకి రాని వైసీపీ ఎమ్మెల్యేలు కూటమి ప్రభుత్వంలో జీతం తీసుకుంటున్నారని ఎమ్మెల్యే భూమా అఖిల ఆరోపించారు.. వైసీపీ నేతలు నేరాలకు కూడా కులాలు మతాలు తీసుకొస్తున్నారని... ఎంతోమంది ఆత్మహత్య చేసుకుని చనిపోతున్నా పరామర్శించని జగన్ గంజాయి బ్యాచ్ లను పరామర్శించడానికి వెళ్లారని విమర్శించారు.. వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ గంజాయి పట్టు-కున్న ఒక్క మాట కూడా జగన్ మాట్లాడలేదన్నారు. రెడ్ బుక్కును తలుచుకొని జగన్, వైసీపీ నేతలు భయపడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.. తాము ఇంకా బతికున్నాము అని తెలియజేయడానికే వైసీపీ నాయకులు వెన్నుపోటు దినం ర్యాలీని చేపట్టారా? అని ప్రశ్నించారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు : ఏపీ ప్రభుత్వం

**అమరావతి, జూన్ 6 (నినాదం):** పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్' అవార్డులు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులకు మండలాల వారీగా ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ మార్గదర్శకాలు విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు ఈ అవార్డులు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 9న అన్ని జిల్లా కేంద్రాల్లో అవార్డులు ప్రదానం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పదో తరగతిలో 500 (83.33 శాతం) పైన మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులను మండలాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ప్రతి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన మొత్తం ఆరుగురు పదో తరగతి విద్యార్థులకు ఈ అవార్డులు ఇస్తారు. వారిలో ఇద్దరు ఓసీ, ఇద్దరు బీసీ, 1 ఎస్సీ, 1 ఎస్టీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్‌లో 830, ఆపైన అత్యధిక మార్కులు సాధించిన ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు జిల్లాల వారీగా ఎంపిక చేసి అవార్డులు ఇవ్వనున్నారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ప్రతి జిల్లాకు 36 మంది చొప్పున ఎంపిక చేసి షైనింగ్ స్టార్ అవార్డులు ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన పది, ఇంటర్ విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్‌తో పాటు రూ. 20వేల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించి సన్మానించనున్నారు.

# ఇకనుంచి ఏటా డిఎస్సీ నిర్వహణ : లోకేశ్

**అమరావతి, జూన్ 6 (నినాదం) :** ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇకనుంచిఏటా డిఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తామన్నారు. శుక్రవారం నుంచి మొదలైన డిఎస్సీ సందర్భంగా ఆయన మాట్లాడారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల పక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ ప్రారంభించినట్లు వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.

# దళిత బాలికపై సామూహిక అత్యాచారం

**గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం**

**పుట్టపర్తి, జూన్ 6 (నినాదం):** మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

# ఆత్మహత్య చేసుకున్న వైకాపా నాయకుడు

**కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన జగన్**

**కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

**అమరావతి, జూన్ 6 (నినాదం) :** ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# శ్రీవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు..

**14 కౌంటర్ల ద్వారా టోకెన్ల జారీ**



**తిరుపతి, జూన్ 6 (నినాదం) :** తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుపతిలోని అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేసే ఎస్ఎస్‌డీ (స్లాటెడ్ సర్వ దర్శన్) టోకెన్ల జారీకి ఉన్న 10 కౌంటర్లతో పాటు అదనంగా మరో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మొత్తంగా 14 కౌంటర్లు అందుబాటులో తీసుకొచ్చారు. ఇందులో శ్రీవారిమెట్టు కాలినడక మార్గంలో తిరుమలకు వెళ్లే భక్తుల కోసం 5 కౌంటర్లను కేటాయించారు. వారికి దివ్యదర్శనం టోకెన్లు శుక్రవారం సాయంత్రం 5 గంటల నుంచి అందించారు. మిగిలిన 9 కౌంటర్లలో సర్వదర్శన టోకెన్లు అందజేసే విధంగా చర్యలు తీసుకున్నారు. దీంతో భక్తులు మధ్యాహ్నం 12 గంటల నుంచే క్యూలైన్లలోకి చేరుకుంటున్నారు. శుక్రవారం వర్షంలో తడుస్తూనే టోకెన్ల కోసం కౌంటర్ల వద్ద భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తితిదే అధికారులు చర్యలు తీసుకున్నారు.

# చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి .. చంద్రగిరి పరువు తీస్తున్నారు

**ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి, జూన్ 6 (నినాదం) :** వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి.. చంద్రగిరి పరువు తీస్తున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని విమర్శించారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేక తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తుడాను అడ్డం పెట్టుకొని బినామీ కంపెనీ కేవీఎస్ ద్వారా దోచుకోలేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అయ్యాక చెవిరెడ్డికి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయని నిలదీశారు. వైద్యశిబిరాలు, మొక్కల పంపిణీ పేరుతో రూ.కోట్లు దోచుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేసి చెవిరెడ్డి బెదిరిస్తున్నారని, తాము ఏనాడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. రాజ్ కెసిరెడ్డితో సంబంధం లేదని చెవిరెడ్డి చెప్పగలరా? అని ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి వాటాను కూడా త్వరలో సిట్ తేలుస్తుందని పులివర్తి నాని అన్నారు.

# మచిలీపట్నంలో రెండో రోజు మసులా బీచ్ ఫెస్టివల్



**మచిలీపట్నం, జూన్ 6 (నినాదం) :** మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్టివల్ రెండో రోజు కొనసాగుతోంది. దీనిలో భాగంగా 3వ జాతీయ స్థాయి సీ కయాకింగ్ పోటీలను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న సీ కయాకింగ్ పోటీల్లో పాల్గొనేందుకు 17 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తరలివచ్చారు. 3 రోజులపాటు జరగనున్న ఈ పోటీలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసిన కీర్తిచక్ర పురస్కార గ్రహీత



**సంతబొమ్మాళి, జూన్ 6 (నినాదం) :** జిల్లాలోని సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన కీర్తిచక్ర పురస్కార గ్రహీత మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు కుటుంబ సమేతంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించి ఉగ్రవాదులను మట్టుబెట్టడంతోపాటు తోటి సైనికులను కాపాడిన మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడిని ఈ సందర్భంగా పవన్ అభినందించారు. 2023 అక్టోబరు 26న ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం వచ్చింది. జమ్మూలోని కుప్వారా జిల్లాలో తోటి సైనికులతో కలిసి రాంగోపాల్ సోదాలు ప్రారంభించారు. అక్కడ ఇళ్లలో నక్కిన ఐదుగురు ఉగ్రవాదుల్లో ముగ్గురిని పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో రాంగోపాల్ కాల్చి చంపారు. మరొక ఉగ్రవాది తప్పించుకున్నాడు. అతని కోసం వెతుకుతుండగా రాంగోపాల్ బృందంపై ఐదో ఉగ్రవాది గ్రెనేడ్ విసిరాడు. దాని నుంచి చాకచక్యంగా తప్పించుకుని అతడిని మట్టుబెట్టి ఆపరేషన్ ముగించారు. రాంగోపాల్ చూపిన ధైర్యసాహసాలను పరిగణనలోని తీసుకుని... గతేడాది 'కీర్తిచక్ర' పురస్కారానికి ఎంపిక చేశారు.


## కరీంనగర్ కలెక్టర్‌ను అభినందించిన మంత్రి సీతక్క
### శుక్రవారం సభ భేష్



**కరీంనగర్, జూన్ 6(నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ మంచి కార్యక్రమమని, మహిళా సమస్యల పరిష్కార వేదికగా ఉన్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో జూన్ 4, 5న మేధో మథన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించగా కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న శుక్రవారం సభ గురించి కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సభ ఎంతగానో ఉపకరిస్తుందని తెలియజేశారు. మేధో మథన సదస్సుకు హాజరైన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ శుక్రవారం సభ ప్రజెంటేషన్ను తిలకించి అభినందించారు. శుక్రవారం సభను అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. శుక్రవారం సభ విధివిధానాలను, రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయిని కలెక్టరేట్లో శుక్రవారం సత్కరించారు.

# హుస్నాబాద్‌లో కిసాన్ మేళ

**ప్రారంభోత్సవంలో మంత్రులు పొన్నం, తుమ్మల**
**పంటలు వేయకముందే రైతు భరోసా అందిస్తాం**
**రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి**







**హుస్నాబాద్ జూన్ 6 (నినాదం న్యూస్):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కిసాన్ మేళా ను ప్రారంభించారు. రైతు మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన కిసాన్ మేళాలో 150కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ రైతు మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల వరకు ఉంటుం దని రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులను చూసి వారు వినియోగించుకోవాలని, వ్యవసాయం పైనే కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ హార్టికల్చర్, ఆయిల్ ఫామ్ తదితర వాటిపై దృష్టి పెట్టి రైతులు తమ ఆదాయాలను పెంచుకోవాలన్నారు. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ టెక్నాలజీ, తదిత ఆధునిక పద్ధతులను తమ వ్యవసాయ క్షేత్రంలో కి తీసుకువెళ్లాలని అన్నారు. రైతులు పంటలు వేయక ముందే రైతు భరోసా వారికి అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నా బాద్ రానున్న రోజుల్లో సస్యశ్యామలం గా మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి రాష్ట్ర గిడ్డం గుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, ఆయిల్ ఫిట్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘ వరెడ్డి, స్థాని క నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో బడిబాట



**దమ్మపేట, జూన్ 6(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈనెల 6 నుండి 12 వరకు చేపట్టింది. అందులో భాగంగా మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. చంద్రకళ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ దిశలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కృషి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలలోని మౌలిక వసతులకు విద్యాభివృద్ధికి చేసిన కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు వివరించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

# గ్రామాభివృద్ధికి రూ.కోటి నిధుల విడుదల

**అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 6 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలం సారంగాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులు ఐకమత్యంతో హనుమాన్ ఆలయ నిర్మాణం చేపట్టిన తీరు అభినందనీయమైనదన్నారు. అభయాంజనేయస్వామి ఆశీస్సులతో ప్రజలు ఆయుష్షు, ఆరోగ్యం, సుఖశాంతులతో ఉండా లన్నారు. మందిర నిర్మాణానికి కావలసిన ఇసుకను స్థానికులు కోరి న వెంటనే తాను ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి పరంగా ఇప్పటికే అనేక పథకాలు చేపటామని, అందులో భాగంగా సారంగాపూర్ గ్రామానికి 100 ఇం దిరమ్మ ఇండ్లను మంజూరు చేశా మని, కోటి రూపాయల నిధులు విడుదల చేశామని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో, సర్వేనంబర్ 101భూమి సమస్య భూభారతి ద్వారా పరిష్కరించనున్నట్లు, అలాగే కొత్త రేషన్ కార్డులు మంజూర వుతున్నట్లు తెలిపారు. గ్రామంలో రోడ్డు సమస్యపై వచ్చిన వినతిని కూడా పరిశీలించామని, త్వరలోనే నిధులు మం జూరు చేసి రహదారి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. సారంగాపూర్ గ్రామానికి సంబంధించి ఏసమస్య అయినా నేరుగా నాదృష్టికి తీసుకు రావాలి. తగినచర్యలు వెంటనే తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు గ్రామస్తులు సన్మానం చేశారు. తరువాత అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, రూరల్ యువ జన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, కాంగ్రెస్నాయకులు కుంచపు నగేష్, శ్రీనివాస్గౌడ్, అశోక్, సుదర్శన్ గౌడ్, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 6 (నినాదం న్యూస్) : నిజామాబాద్ జిల్లా మాధవ నగర్ నాలుగవ డివిజన్ నరసన్న కాలనీలో గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 25 సంవత్సరాల నుండి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మాధవ నగర్ నాలుగో డివిజన్లో డి ఫోర్త్ కెనాల్ కట్టపై గత 25 సంవత్సరాల నుండి అన్ని కులాల ప్రజలు రోజువారి కూలీలు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ఇదివరకు ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, అధికారులను ప్రజాప్రతినిధులను కలుసుకుంటూ తమ గోడును విన్నవించుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఆర్డిఓ కు ఫోన్ చేసి మాట్లాడి అతి తొందరగా కొన్ని సంవత్సరాల నుండి నివసిస్తున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలిపారు.తొందరలో రోడ్డు వేయించి ఇల్లు కట్టిస్తామని పేద ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, తరుణ్, వేణు, తెలంగాణ రైతుకుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భామండ్ల రవీందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్ల మల్లేష్, కత్తుల మారుతి, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు గౌడ్, సత్యనారా యణ, అల్లే నరసింహులు, అనుష, రజియా, శంకర్, కాలనీవాసులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## ఇళ్లపై రాజకీయాలు ఆపి వెంటనే పంపిణీ ప్రారంభించాలి
### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 6 (నినాదం న్యూస్) :** బీజేపీ తరపున పేదలను గృహ ప్రవేశం చేయిస్తామని జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి పటేల్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని నూతన కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న డబుల్ బెడ్ రూం లను బీజేపీ నాయకుల తో కలసి సందర్శించి మాటాడారు. జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వ వైఫల్యం కారణంగా పేదలకు అందించకుండా నిలిపివేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు పేదల హక్కు అని, ప్రభుత్వం వెంటనే పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిచో 2025 ఆగస్టు 15న బీజేపీ ఆధ్వర్యంలో పేదల కోసం తాళాలు పంపిణీ చేసి గృహ ప్రవేశాలు చేయిస్తామని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూమ్లను ఇస్తామంటూ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మూసివేసిన గోడలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ప్రజలకు ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ కమిటీలా పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇళ్లపై రాజకీయాలు ఆపి వెంటనే పంపిణీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలతో కలిసి బీజేపీ ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జగన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మాస్టర్ శంకర్, ఆనంద్, నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు టిబి ముక్త్ భారత్ క్యాంప్




**ఆళ్లపల్లి జూన్ 6 నినాదం న్యూస్ ):** టిబి ముక్త్ భారత్ క్యా%శీ%పెన్లో భాగంగా ఆళ్లపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిధి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో టిబి ముక్త్ భారత్ క్యాంప్ నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్ కు వెళ్లి తెమడ పరీక్ష, పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల ?1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని క్షయ వ్యాధి అనుమానితులకు 60 ఎక్రే పరీక్ష చేసి వారి వద్ద నుండి 53 తెమడ శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్వపల్లి రేవంత్, ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి బి.శంకర్, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, రేవతి, ఏఎన్ఎం సావిత్రి, హెల్త్ అసిస్టెంట్స్ మంకిడి నరేష్, శ్రీధరుబాబు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి తోనే భూ సమస్యలు శాశ్వత పరిష్కారం
### కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ



**కోదాడ, జూన్ 6(నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతీ రెవిన్యూ సదస్సు లని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు.శుక్రవారం అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సు ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ సమస్యల దరఖాస్తులను సదస్సుల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సుల్లో అధికారులకు అందించాలన్నారు. అర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, అధికారులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత
### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి,జూన్6 (నినాదం న్యూస్)** హిందూ ఆలయాల పరిరక్షణ మనందరి బాధ్యత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలో శుక్రవారం జరిగిన పలు దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ఆలయాలను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత. ఇలాటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, దేవాలయాల సందర్శన ద్వారా పిల్లలకు మన సాంస్కృతిక విలువలను తెలియజేయాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం
### అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**కోడంగల్,జూన్ 06 (నినాదం న్యూస్) :** భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా శుక్రవారం కోడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్పాల్గొని,రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులతో మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఆన్లైన్లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. భూరికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ, ప్రతిఅంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు, రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమయపాలన పాటిస్తూ, అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూభారతిచట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగంచేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిం చారు.కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ బండారి శ్రీనివాస్,రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంటలును పరిశీలించిన రైతులు.. ఆత్మా డైరెక్టర్లు





**ఖమ్మం,జూన్ 6(నినాదం న్యూస్):** ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించి, అంతర్గత పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కలిగించుటకు ఖమ్మం డివిజన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రకు తీసుకొని వెళ్ళుటకు రావటం జరిగిందని అధికారులు తెలిపారు. శుక్రవారం ఖమ్మం అర్బన్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాలైన ఖమ్మం అర్బన్, రఘునాథపాలెం, కామేపల్లి మండలాలకు చెందినటువంటి ఆత్మ డైరెక్టర్లు, ఆయిల్ ఫామ్ పండించేటటువంటి రైతులు, వేయదలిసినటువంటి రైతులతో సత్తుపల్లి మండలం, దమ్మపేట మండలాల్లోని ఆయిల్ ఫామ్ తోటలలో రైతు విజ్ఞాన యాత్రను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఆయిల్ ఫామ్ పంటలో అధిక దిగుబడికి పాటించాల్సినటువంటి యాజమాన్య పద్ధతులను, ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలుగా కోకో, పచ్చి వక్క, కొబ్బరి తోటల పెంపకం గురించి రైతులకు అభ్యుదయ రైతులతో మెలుకువలు నేర్పించడం జరిగింది. అదేవిధంగా గోద్రెజ్ ఆగ్రో వెట్ కంపెనీ వారి ఆయిల్ పామ్ కంపెనీని సందర్శించి రైతులు పండించినటువంటి ఆయిల్ ఫామ్ గెలల నుంచి నూనె తీసేటటువంటి విధానం, శుద్ధి చేయు విధానాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డివిజన్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, ఖమ్మం డివిజన్ ఉద్యానవన అధికారి నగేష్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు చందు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య
### - జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లావుడియా ప్రకాష్




**మహాముత్తారం, జూన్ 06(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందని మహాముత్తారం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లావుడియా ప్రకాష్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుందని, పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పింపజేస్తున్నట్లు తెలిపారు. తరగతి గది బోధనలో డిజిటల్ విద్యా విధానం, నాణ్యమైన విద్య, విద్యార్థులపై వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ధ, రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు ఇతరత్రా అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, తద్వారా లక్షల వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలో చదవడం కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యా విధానంలోనే సమూల మార్పులతో కూడిన విద్యాబోధన జరుగుతుందని, మహాముత్తారం పాఠశాలలో చదవ కోరు విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవ్ సింగ్, జాటోత్ రామ్ సింగ్, మంజుల, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, జయ మధుకర్ రావు రఘుపతి రెడ్డి, నాగేందర్ తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా భూభారతి దరఖాస్తులు స్వీకరించాలి
### కలెక్టర్ సత్యప్రసాద్



**మల్లాపూర్, జూన్ 06 (నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వ హిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. మల్లాపూర్ మండలంలోని సాతారం, ఓబులాపూర్ గ్రామా లలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామములో గల భూ సమస్య లపై వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరి శీలన చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుం డా దరఖాస్తులు స్వీకరించలని అధికారులకు తెలిపారు. సాతారంలో 32, ఓబులాపూర్ గ్రామంలో 54 దర ఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ రమేష్గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, మల్లాపూర్ తహశీల్దార్ రమేష్గౌడ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీను రైతులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపైకి వదిలితే చర్యలు తప్పవు
### అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్




**కోదాడ( అనంతగిరి),జూన్ 6(నినాదం న్యూస్):** ఇష్టానుసారంగా పశువులను రహదారుల పైకి వదిలితే యజమా నులపై కఠిన చర్యలు తీసుకుంటామని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎస్సై పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో పంట పొలాలు ఖాళీగా ఉన్నాయని పశువులను విచ్చలవిడిగా యజమానులు వదిలివేయడంతో ప్రజలు ప్రయాణికులు వాహనదారులు రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడడంతోపాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. మనుషులు మృతి చెందడం తీవ్రంగా గాయపడడం జరుగుతుందని అన్నారు. తప్పనిసరిగా పశువుల యజమానులు తమకు సంబంధించిన పశువులను కాపలాదారులు లేకుండా రోడ్లపైకి వదలకూడదని సాయంత్రం తప్పక తమ ప్రదేశాలలో వాటిని జాగ్రత్త పరుచుకోవాలని అనంతగిరి మండల ప్రజలకు సూచించారు.

## ప్రభుత్వ స్థలాల్లో సూచిక బోర్డులకు రక్షణ ఏది?

సవాల్ విసురుతున్న కబ్జాదారులు .
నందనవనం పార్కులో ప్రభుత్వ బోర్డు ధ్వంసం





**జవహర్ నగర్ జూన్ 6 (నినాదం న్యూస్):** ప్రభుత్వ స్థలాల్లో సూచిక బోర్డులకు రక్షణ లేకుండా పోయింది. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని సర్వేనెంబర్ 510 లో నందనవనం పార్కులో రెవెన్యూ యంత్రాంగం గత నెల 22న ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. నందన వనం పార్కును కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న కబ్జాదారులు రాత్రికి రాత్రే బోర్డును ధ్వంసం చేసి కింద పడేసి వెళ్లారు. పార్కు స్థలం ప్రభుత్వానిదే అంటూ రెవెన్యూ అధికారులు బోర్డులు పెట్టినా రక్షణ కరువైందంటూ కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలకు వినియోగమయ్యేలా చర్యలు చేపట్టానికి స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో
# పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట, జూన్ 6(నినాదం న్యూస్):** నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది.ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి, పెద్దరాజు విగ్రహాల ప్రతిష్టాపన, అనంతరం అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగాశాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించే తీర్థప్రసాదాలు బీఆర్ఎస్ నాయకులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, శానబోయిన రాజ్ కుమార్, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, గుంటుక సోమయ్య, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బండా సత్యనారాయణ రెడ్డి, వార్డ్ మెంబర్ల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తోట సాంబయ్య, గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ్మటి పురుషోత్తం, సీనియర్ నాయకులు కారింగుల సురేష్, సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, గుడి చైర్మన్ దుంది శ్రీను, సహకార సంఘం అధ్యక్షులు గెల్లె రాజేష్, మంగళపల్లి వెంకట్, కట్కూరి ఉమేష్, సింగం రాజు, సింగరపు రంజిత్, పిట్టల వెంకన్న, పిట్టల వినోద్, మాతంగి కళ్యాణ్, ఒగ్గు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో
# విద్యార్థుల నమోదును పెంచాలే




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న క్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీబీ రహిత తెలంగాణకు కృషి చేయాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు పిలుపునిచ్చారు. టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వందరోజుల క్యాంపెయిన్ ను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మొదట పాత టీబీ కేసులు, మద్యపానంకు అలవాటైన వ్యక్తులు, మధుమేహం కలిగిన వ్యక్తులు, హెచ్ఐవితో బాధపడుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిలో ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షల నిర్వహణకు గ్రామాల వారిగా ప్రణాళికలను తయారు చేసుకొని షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో తేమడ పరీక్షలు చేయించాలని సిబ్బందికి తెలిపారు. నిస్సహాయక స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిని కూడా 108 వాహనాల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఎక్స్రేలు, సిబి నాట్ పరీక్షల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో టీబీ నిర్ధారణ చేసి వారికి మందులను పంపిణీ చేయాలని వివరించారు. టీబి నిర్ధారణమైన వ్యక్తులను వివరాలను టీబీ మిత్ర భాగస్వాములను చేసి వారికి న్యూట్రీషియన్ కిట్స్, ఆర్థిక సహాయం అందేటట్లు చూడాలన్నారు. గ్రామాలలో టీబీపై ఉన్న అపోహలను తొలగించి నిజాలను తెలియజేసే అవగాహన కార్యక్రమాలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించాలని తెలిపారు. జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. చంద్రకాంత్ మాట్లాడుతూ, టిబిని తొందరగా గుర్తించి వారికి మందులు పంపిణీ చేసి చికిత్సను అందిస్తే టీబి వ్యాప్తిని అరికట్టవచ్చునని వివరించారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాలలోని పోషకాహార లోపం ఉన్న వ్యక్తులను, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తులను ,వ్యాధి నిరోధకత తక్కువగా వ్యక్తులందరికీ తెమడ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, టీబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య , చంద్రమౌళి, రాజు ల్యాబ్ టెక్నీషియన్ టీబీ ప్రోగ్రాం సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ కర్మాగారం మంజూరు హర్షణీయం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లాలో అయిల్ ఫామ్ కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఫామ్ ఆయిల్ కర్మాగారానికి ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రత్యేక చొరవ చూపిన మంత్రి సీతక్కకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో మంత్రి సీతక్క చొరవతో నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిన్నర కాలంలోనే ములుగు జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి సీతక్కదేనని అన్నారు. మంత్రి సీతక్క జిల్లాలో ప్రత్యేక మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం ప్రత్యేక డివిజన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం వందల కోట్ల నిధులు విడుదల, జిల్లా కేంద్రంలో అధునాతన బస్టాండ్, ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేపిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేసిందన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని యువత కోసం హైదరాబాద్ కంపెనీలతో ఉద్యోగ మేళా పెట్టించి యువత ఉపాధి అవకాశాలు పెంపొందించారని, నేడు మంత్రి వర్గ సమావేశంలో జిల్లాకు 12 ఎకరాల్లో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేసినందుకు, దాని వల్ల వెనుకబడిన జిల్లాలో నిరుపేద యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, అందుకే పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి చేయాలనే కాంక్షతో మంత్రి సీతక్క అడుగు ముందుకు వేశారని ఆయన కొనియాడారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా, రాష్ట్ర, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సరైన వర్ష నమోదుతోనే
# విత్తనాలు విత్తుకోవాలే



**ములుగు ప్రతినిధి, (నినాదం):** సరైన వర్షాపాతం నమోదు అయిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వర్షపాతం 65 నుంచి 75 ఎంఎం శాతం కురిసిన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాలన్నారు. కొంతమంది రైతులు తొందరపడి వర్షపాతం సరిగా నమోదు కాకముందే విత్తనాలు విత్తుతున్నట్టు తమ దృష్టికి వచ్చినదని, రైతులు తొందరపడి విత్తనాలు విత్తుకుంటే తదుపరి వర్షపాతం రాక అటు విత్తనాలు బుక్కి పోయే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో రైతులు ఆలోచన చేసి సరైన వర్షపాతం నమోదైన తర్వాత మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని ఆయన కోరారు.

# ముమ్మాటికీ జయశంకర్ సారే తెలంగాణ జాతిపిత



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ ముమ్మాటికి తెలంగాణ జాతిపిత అని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా కన్వీనర్ అందె భాస్కరాచారి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రామగిరి సదానందం, ప్రధాన కార్యదర్శి కట్ట శంకరమూర్తి తదితర సంఘం నాయకులతో జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఆచార్య జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించినప్పటికీ గత వారం రోజుల నుండి కొన్ని విపరీత ధోరణి వినిపిస్తున్న మన తెలంగాణ సమాజాన్ని పక్కదోవ పట్టించడానికి తీవ్ర ప్రయత్నాలు సోషల్ మీడియా వేదికగా జరుగుతు న్నాయని అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఒక భారతీయ విద్యావేత్త, సామాజిక కార్యకర్త అని, నదీ జలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మూల కారణమని పేర్కొనేవారన్నారు. జయశంకర్ సార్ కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ గా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. విశ్వకర్మ జాతి ముద్దుబిడ్డ విద్యావేత్త తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం కోసం జీవిత కాలం వరకు పరితపించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఆచార్య జయశంకర్ సార్ అని అన్నారు. ముమ్మాటికి తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రామగిరి సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నూతి రమేష్ చారి, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామగిరి సదానందం, కట్ట శంకరమూర్తి, ఉపాధ్యక్షులు కొండపర్తి మురహరి చారి, కాటారం మండల అధ్యక్షులు వంగల జనార్ధన చారి, భూపాలపల్లి సంఘ నాయకులు పొనుగోటు రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును అకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**నూతనకల్ జూన్ 6(నినాదం న్యూస్):** చౌక ధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు పారదర్శకంగా అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సోమ్లతండ చౌక ధరల దుకాణంలో అకస్మాత్ తనిఖీ చేశారు. ప్రజలకు పారదర్శకంగా రేషన్ అందుతుందా ,పంపిణీ పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా, లేదా అని రేషన్ డీలర్ సోనీ ని అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిర్వహించే స్టాక్ రిజిస్ట్రేషన్, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈపాస్ యంత్రాలను రిజిస్ట్రేషన్ ప్రకారం ఓపెనింగ్ బ్యాలెన్స్ క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. అదేవిధంగా షాపులో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారని బియ్యం క్వాలిటీ గురించి అడిగారు.లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పారదర్శక విధానాన్ని అందించాలన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా మూడు నెలలకు సరిపోయే సన్న బియ్యం ఈనెల 30 వరకు ఒకేసారి ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి -తహసీల్దార్ రవి కుమార్

**మల్హర్ జూన్ 06(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర దుబ్బపేట గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సుకు దుబ్బపేట - 58 అన్సాన్ పల్లి-139 మొత్తం 197 దరఖాస్తు అని తెలిపారు. అనంతరం తహసీల్దార్.రవికుమార్ మాట్లాడుచూ రైతులు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. రైతులు ఇచ్చిన ప్రతి దరఖాస్తు రైతుల సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

# ఆర్టీసీ సిబ్బందిని అభినందించిన ఎండి సజ్జనార్



**చింతపల్లి,జూన్ 6 (నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో సిబ్బంది ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహించడం అభినందనీయమని ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ అన్నారు. దేవరకొండ బస్ స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాచర్ల కు చెందిన ఒక ప్రయాణికుడు ఈ నెల రెండో తేదీన ? 30 వేల రూపాయల విలువగల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు.బస్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న అందుగుల ముత్తమ్మకు ఆ ఫోను దొరకడంతో ఆమె డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకుంది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ దేవరకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, స్వీపర్ ముత్తమ్మ లను శుక్రవారం ప్రత్యేకంగా బస్సు భవన్ కు పిలిపించుకొని శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు. కండక్టర్లు, డ్రైవర్లు, కంట్రోలర్లు, ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ నిజాయితీగా వ్యవహరిస్తున్నందుకు ఎండీ సజ్జనార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విధుల పట్ల క్రమశిక్షణతో పాటు సిబ్బందికి మానవత్వం, నిజాయితీ, సేవా భావం కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు డిపోలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. డిపో పరిధిలో పలువురు ప్రయాణికులు తమ విలువైన ల్యాప్టాప్, నగలు, నగదు, బ్యాగులు, మొబైల్స్, ఇతర వస్తువులు పోగొట్టుకున్న వెంటనే బాధితుల సమాచారం మేరకు విచారణ జరిపి బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదంతా సిబ్బంది అందిస్తున్న నిజాయితీ సేవలతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలే కాకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తూ డిపోకు మంచి పేరు తెస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ దేవరకొండ డిపోను రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలని సిబ్బందికి సూచించారు.

## పేద కుటుంబానికి
# పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు



**నర్సంపేట, జూన్ 6(నినాదం న్యూస్):** పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నర్సంపేట పట్టణానికి చెందిన 01,04,14,15, 17,18, వార్డుల్లో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గులు పోయించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదన్నారు.పదేళ్లలో పరిపాలించిన బీఆర్ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే మాదవరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మ ఒడి
# అంగన్వాడి బడి ర్యాలీ



**చింతపల్లి, జూన్ 6(నినాదం న్యూస్) :** తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగ న్వాడి కేంద్రాలకు పం పించాలని కోరుతూ మండలంలోని వెంకటే శ్వర నగర్, మండల కేంద్రాలలో ఐ సి డి ఎస్. ఆధ్వర్యంలో అమ్మబడి అంగన్వాడి బడి ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వీధులలో చిన్నారులతో ర్యాలీ నిర్వహించి అంగన్వాడి పాఠశాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్లు పార్వతి, సుగుణ లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ,కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషక ఆహారం సక్రమంగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బాదేపల్లి స్వప్న, పారిజాత, సుంకోజు పద్మావతి, గోవిందు అంజలి, హెల్పర్లు బక్కమ్మ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బడిబాట...
# ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు



**కోదాడ జూన్ 6:** కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు శుక్రవారం నాడు బడిబాట ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు కల్పిస్తున్న వసతులు ప్రత్యేక దృష్టి పెడుతున్న అంశాల గురించి తెలియజేస్తూ కరపత్రం ఫ్లెక్సీలతో బడిబాట ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. చెరువు కట్ట బజారు ముస్లిం బజార్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు వివరించి, పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టినారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఈ. శ్రీనివాసరెడ్డి, కె. రామకృష్ణ, బి. కనకమ్మ, కె. పాండురంగ చారి, ఎస్ కె. ఖాజామియా, ఎం. జానకిరామ్, కె. రవి, అశోక్ గౌడ్ పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీలు నిర్వహించారు. అనంతగిరి మండలంలో...అనంతగిరి మండల పరిధిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఉపాధ్యాయులు శుక్రవారం ప్రారంభించారు. అనంతగిరి గ్రామంతో పాటు వాయిల సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులతో కలిసి గ్రామ సభలు నిర్వహించారు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రామచంద్రరావు ప్రధానోపాధ్యాయులు ఎస్.కె సలీమా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం పేదల చుట్టం



**నూతనకల్ జూన్ 6 (నినాదం న్యూస్):** పేదలకు భూభారతి చట్టం చుట్టం గా పనిచేస్తుందని అడిషనల్ కలెక్ట ర్ రాంబాబు అన్నారు. మండల పరిధిలోని తాళ్ళసింగారం, టీక్య తండా, సోమ్లతండా, బక్కహేమ్ల తండా గ్రామ రైతులకు శుక్రవారం తాళ్ల సింగారం పాఠశాలలో అవ గాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ రాంబాబు, తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ రికార్డులు తప్పులను సరిదిద్దుకోడానికి రైతులను మెరుగైన సేవలు అందించడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చినట్టు తెలిపారు. పట్టా పాస్ పుస్తకాల్లో ఉన్న తప్పుల కారణంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారని భూముల ధరలు పెరిగి పోవడంతో అన్నదమ్ములు, స్నేహితుల మధ్య గొడవలు జరిగి హత్యకు దారితీస్తున్నాయని వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

# దోమల నివారణపై ప్రజలకు అవగాహన




**నాచారం, జూన్6 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలో ఎంటమాలజీ అధికారులతో కలిసి ఇల్లు ఇల్లు తిరిగి దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఈస్ట్ జోన్ ఇంచార్జ్ మాధవ రెడ్డి, ఏఈ రమేష్, నరేందర్, పరమేష్, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, బాల్ నరసింహ, క్రాంతి, నీరజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, జూన్ 6 ( నినాదం న్యూస్ ) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లోని తిరుమలనగర్ కాలనీలో 18.50 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో



ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుమల నగర్ కాలనీలో నారాయణ ఇంటి నుండి గణేష్ ఇంటి దాకా సిసి రోడ్డు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్ రావు, కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అమరేంద్ర బాబు, కోశాధికారి బీడీ దాస్, ఆర్గనైజర్ సెక్రెటరీ మురళీకృష్ణ, కృష్ణమోహన్, కర్ణాకర్, ముత్యం వెంకన్న, జైపాల్ నాయుడు, శేఖర్, ప్రసాద్, షేక్ లాల్, నాగేశ్వర రావు, సత్యనారాయణ, శివాజీ, శ్రీధర్, రామచందర్, మురళీ, సత్యనారాయణ, ఆంజనేయులు, రామరావు, దేవన్, హరినాథ్ రెడ్డి, చారి, అమర్నాథ్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, సతీష్ రెడ్డి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా జవహర్ నగర్‌లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక

- ఆరోగ్య ఏఎంపీ హారతి

**జవహర్ నగర్, జూన్6 (నినాదం న్యూస్) :** వర్షాకాలంలో మలేరియా, కలరా, టైఫాయిడ్, మొదలగు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఈ వ్యాధులు రాకుండా కార్పొరేషన్ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య ఏఎంపి హారతి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వందరోజుల కార్యాచరణ (యాక్షన్ ప్లాన్) ప్రణాళికలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా ఓపెన్ మలాథిన్ ఆయిల్ తో స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఏఎంపీ హారతి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడీస్ అనే దోమ ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా నీటి తొట్టిల్లో నీళ్లు నిలవకుండా జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. ఏడీస్ అనే దోమ వలన డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందని, కలుషిత మైన నీటి వలన కలరా వ్యాధి సోకుతుందని, ఆడ అనాపిలిస్ అనేదోమ ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని వీటి నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కార్పొరేషన్ పరిధి లోని ప్రతి వార్డులో ముఖ్య కూడలలో డ్రైనేజీ ఇతర వ్యవస్థలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బంది ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో మంచి భవిష్యత్

- మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి
- కుషాయిగూడలో ముగిసిన వేసవి వాలీబాల్ శిబిరం

**కాప్రా, జూన్6 (నినాదం న్యూస్):** యువతకు క్రీడలతో మంచి భవిష్యత్తు ఉందని మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ధన్పాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జి రమేష్ రెడ్డి ఉచితంగా అందజేసిన ఏకరూప స్పోర్ట్స్ డ్రెస్సెస్ ను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ధన పాల్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానసికల్లాసం తో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుంద న్నారు.



ఇలాంటి శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వాలీబాల్ కోచ్ నాగ రాజు మాట్లాడుతూ... మే 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలి పారు. సుమారు 50 మంది క్రీడాకారులు ఈ శిబిరంలో పాల్గొని నైపుణ్యతను పెంపొందించుకున్నారని తెలిపారు. మాజీ వ్యాయామ ఉపాధ్యాయులు, రంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి రమేష్ రెడ్డి గత మూడేళ్లుగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్సెస్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ సర్టిఫికెట్లను, స్పోర్ట్స్ డ్రెస్సెస్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు మజీద్ , సురేందర్, వంశీ, స్థానికులు వికాస్ రెడ్డి, పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత అండ

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, జూన్ 6( నినాదం న్యూస్) :** సీఎం ఆర్ ఎఫ్ నిరుపేదలకు కొండంత అండ అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ కీ చెందిన లబ్ధిదారులు వరుసగా స్వప్న రెడ్డి 8500, నరేందర్ 60,000, లక్ష్మయ్య 60, 000, సుక్సేన 25000, అల్వాల్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు మల్లేష్ 60,000, అనిత 60,000, వెంకటాపురం డివిజన్ కు చెందిన లబ్ధిదారులు విగ్నేశ్వర్ 60,000. ఈ యొక్క కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, పవన్ , ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, జావేద్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో మౌళిక వసతుల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ రుక్మిణీ ఎస్టేట్స్ నందు సుమారు 41.50 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, రుక్మిణి ఎస్టేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్, కాలనీ వాసులు నర్సింహులు, శంకర్ రెడ్డి, శివ కుమార్, స్వామి, నవీన్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటేల్ గూడలో ఘనంగా వన మహోత్సవం


**పటాన్‌చెరు, జూన్6 (నినాదం న్యూస్) :** నూతన దేవాలయాల నిర్మాణాలకు.. అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామంలో మాజీ ఎంపీపీ దేవానంద్ సొంత నిధులతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గా మాత దేవాలయం స్వాగత తోరణాన్ని శుక్రవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ.. ప్రతిఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు.



దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని అన్నారు.

**వనమోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్..**

భవిష్యత్తులో మానవ మనుగడ కొనసాగాలంటే ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఉన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పటేల్ గూడ గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని.. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశంలో హాజరైన భగవాన్
# ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, జూన్ 6 (నినాదం న్యూస్) :** నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనకు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలపరచుకొని భగవంతుని చేరువ కావాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని ప్రధాన రహదారి పై బట్టర్ ఫ్లైట్ యజమాని ఎస్. విజయ చంద్రు నాయక్ నూతన గృహం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రవి, ప్రశాంత్, శంకర్ నాయక్, కృష్ణ నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, కాలనీ పెద్దలు నాయకుల అధికారులు సిబ్బంది కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధ్యాత్మికతను చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కష్టపడే తత్వం ఉండి మంచి మనసుతో ముందుకు రావాలని అన్నారు. స్థానిక సమస్యలు ఏమన్న ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు, స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు కాలనీ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ ఆలయంలో అదనపు
# గదులకు భూమిపూజ



**అల్వాల్, జూన్6 (నినాదం న్యూ౦) :** మచ్చ బొల్లారం డివిజన్ మార్కెట్ యాడ్ దగ్గర గణేశుని దేవాలయం ప్రాంగణంలో అదనపు గదులకు భూమిపూజ చేసిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తదనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భక్తి భావన ఎంత అవసరం అని ఆయన అన్నారు. బొబ్బిలి సురేందర్ రెడ్డి మొదటగా గణేశుని దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో అల్వాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి ,లక్ష్మీకాంతరెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మన ఊరు- మన బడి

- బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భౌరంపేట్ తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధికి, విద్యార్థుల చదువు కొరకు తనవంతుగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యున్నతి కోసం పాఠశాలలో సంపూర్ణ వసతుల కల్పనకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలను, ఉచిత యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అందచేసే అన్ని రకాల వసతులను ప్రతీ ఒక్కరికీ తెలియచెప్పడమే ఈ బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువుల వాడకం, ఆరోగ్యానికి శ్రేయస్కరం

- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు



**చేవెళ్ల జూన్ 06(నినాదం న్యూస్):** సేంద్రియ ఎరువుల వాడకం వలన ఆరోగ్యానికి శ్రేయస్కారమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవ సాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ప్రమీల పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని శుక్రవారం చేవేళ్ల మండల ములోని ఖానాపూర్ రైతు వేదిక, ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా..ప్రమీల మాట్లాడుతూ,యూరియా తగ్గించడం, రసాయ నాలను అవసరాన్ని బట్టి వాడటంతో పాటు పుట్టగొడుగుల పెంపకం గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. వి. రమ్య మాట్లాడుతూ అధిక రసాయనాలు ఎరువుల వాడకం వల్ల నేల సహజ సారం కోల్పోతుందని, పంట మార్పిడి వల్ల నెలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. డా. వి. కవితా కిరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చని వివరించారు. సిహెచ్ స్నేహలత అసిస్టెంట్ ఆర్ ఎం సి ఎస్ విభాగం) ప్రొఫెసర్ పోషక ఆహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. యస్. శంకర్ లాల్, చేవేళ్ల మండల వ్యవసాయ అధికారి పీఎస్బి (జీవన ఎరువులు) గురించి వివరించారు. వ్యవసాయ విస్థరణ అధికారి జి. రమ్య నకిలి విత్తనాల గురించి మాట్లాడుతూ రైతులు తగిన జాగ్రత్తలు చెపాట్టాలని అన్నారు. ఏఈఓ ప్రతిభ రైతు నమోదు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సహంగా పాల్గొ న్నారు. శ్రీ. పి. భాస్కర్ గ్రామ పంచాయతి కార్యదర్శి, శ్రీ. డి. వెంకటేష్ ప్రధాన ఉపాధ్యా యుడు పీహెచ్డీ విద్యార్థి కె. రాజేష్, కె.గిరిబాబు,రైతులు మల్లా రెడ్డి, సామ అంజి రెడ్డి పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌లతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్ 6 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం132 - జీడిమెట్ల డివిజన్ మహా నగర్ ఎస్టేట్స్ లో సుమారు 11 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్, పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు ఆటవిడుపుగా, పెద్దలకు శారీరక, మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. 2023 ఎన్నికల్లో చేసిన అభివృద్ధిని చూసి మీరం దరూ గెలిపించిన ఎమ్మెల్యేగా రానున్న రోజుల్లో నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రా రెడ్డి, మహా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నార్లకంటి కుమార్,



ఉపాధ్యక్షులు బి. రవీందర్, పి .సురేష్, ప్రధాన కార్యదర్శి డి. వెంకట్ రెడ్డి, కోశాధికారి ఎస్.ధర్మయ్య, సంయుక్త కార్యదర్శి కె. కవి రాజ్, ఈశ్వర్, సలహాదారులు శ్రీనివాస్, నర్సింగ్ రావు, గణేష్, కార్యనిర్వాహక కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, శ్రీనివాస్, వెంకటేష్, రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి మురళీ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, కుంట వేణు, నారాయణ, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కోడంగల్, జూన్6 (నినాదం న్యూస్) :** రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికా రులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లను కోల్పో తున్న కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కేటాయించేందుకు చదు ను చేస్తున్న భూమి, రోడ్ల పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు, అదేవిధంగా బుల్కాపూర్ బీటీ రోడ్డు, చిట్లపల్లి తండా వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనుల ను కలెక్టర్ పరిశీలించారు, రోడ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటు పాట్లకు తావునీయకుండా నాణ్యతతో చేపట్టా లని అధికా రులకు సూచించారు, రోడ్ల నిర్మాణ పనులను ఇచ్చిన గడువు లోపు పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలి పారు, కలెక్టర్‌తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతి ఇఇ సత్యనారాయణ రెడ్డి, డిఈ సుదర్శన్ పాల్గొన్నారు.



# బడిబాట'ను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి
- పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 6(నినాదం న్యూస్):** బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు ఎంఈవోలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర ఫిషర్ కార్యదర్శి పింగిలి రాకేష్ రిసెప్షన్ కు హాజరై నవ దంపతులను ఆశీర్వదించిన కరీంన గర్ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ దంపతులు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ఎం పి ఆర్ గార్డెన్లో జరిగిన రిసెప్షన్ వేడుకకు పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా చేరి అంచలంచలుగా ఎదిగిన రాకేష్ వివాహం గురువారం జరగగా శుక్రవారం జమ్మికుంటలో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ రమాదేవి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితోపాటు విద్యార్థి నాయకులు జవ్వాజి కుమార్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా కీర్తి మెడికల్స్ ప్రారంభం

- ప్రముఖ కంపెనీల మెడిసిన్స్ హెూల్సేల్ ధరలలో అందుబాటులో ఉంటాయి
- కీర్తి మెడికల్స్ 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుంది
- శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, సూడా చైర్మన్ కోమటి రెడ్డి



**కరీంనగర్, జూన్ 6(నినాదం న్యూస్):** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సక్సెస్ సాధించిన కీర్తి మెడికల్స్ తమ 25వ బ్రాంచ్ ను కరీంనగర్ లో ఈరోజు ఉదయం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, ఐఎంఎ ప్రెసిడెంట్ ఎనమల నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కటింగ్ చేశారు. అనంతరం కీర్తి మెడికల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి అతిథులకు పుష్ప గుచ్చం తో స్వాగతం పలికి వారికీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, కరీంనగర్ ప్రజలకు కీర్తి మెడికల్స్ 24 గంటలు సర్వీస్ అందుబాటులో ఉంటుందన్నారు. 30 వేల రకాల మెడిసిన్స్ కీర్తి మెడికల్స్ లో ఉన్నాయన్నారు. ప్రముఖ కంపెనీల మెడిసిన్స్ హెూల్సెల్ ధరలలో అందుబాటులో ఉండడం సంతోషకారమన్నారు. జనరల్ మెడిసిన్స్, బేబీ కేర్, సర్జికల్ కు సంబందించిన మెడిసిన్స్ లు అన్ని కీర్తి మెడికల్స్ లో లభిస్తాయి న్నారు.

# దేశం మొత్తం మోడీ నాయకత్వాన్ని కోరుకుంటుంది

- ఆపరేషన్ సింధూర్ ఘనత సైనికులదే
- ప్రజల ఆశీర్వాదంతోనే 11 ఏళ్ల సుపరిపాలన
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్):** ఆపరేషన్ సింధూర్ విజయం సైనికులకే దక్కుతుందని దేశం మొత్తం మోడీ నాయకత్వాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణ బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు అధ్యక్షతన పట్టణం లో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంపత్ రావు మాట్లాడుతూ, దేశం గర్వించే నేతగా నరేంద్ర మోడీ తన పరిపాలన అందిస్తున్నారని భారత ప్రజల సంక్షేమమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నాయకత్వంలో జరిగిన దేశం అన్ని రంగాలలో సురక్షితంగా వుందని కొనియాడారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బిజెపి జెండాను ఆవిష్కరించారు.వికషిత్ భారత్ అమృతకాలం సేవా,సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతి బిజెపి కార్యకర్త మోడీ ప్రభుత్వం చేసిన సేవలను ప్రజలకు తెలియజేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మారణ హెూమం సృష్టించి 26 మంది అమాయక ప్రజలను చంపి భారతదేశ ఆడ బిడ్డల సింధూరాన్ని తీసేసారని,సంపత్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. దుశ్చర్యకు పాల్పడిన తీవ్రవాదాన్ని అంతమొందించడం కోసం ప్రధాని మోడీ నేతృత్వంలో ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా కేవలం 23 నిమిషాలలోనే మన జవాన్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందలాది మంది ఉగ్రవాదులను మట్టుపెట్టారని, మన జవాన్ల వీరత్వం,భారత దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పామని అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీతడం కోసం సిందూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసారని సంపత్ రావు గుర్తు చేశారు. భారత దేశంలో తయారైన సైనిక సంపత్తి, సాంకేతిక పరిజ్ఞానం,మన దేశ శాస్త్రవేత్తల గొప్పతనాన్ని ఈయుధం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. దేశ పౌరుల ప్రాణాలను కాపాడడానికి వీరోచితంగా పోరాటం చేసిన జవాన్ లను చూసి ప్రతి భారతీయుడు గర్వంగా సెల్యూట్ చేస్తున్నారని, ప్రతి భారతీయుడు జవానులకు రుణపడి ఉండాలని కోరారు. ప్రపంచం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి భారత సైన్యం చేసిన యుద్ధం నమ్మకం, ప్రోత్సాహం ఇచ్చిందని తెలిపారు.11 సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సాధించిందని సంతోషించారు. బిజెపి కార్యకర్తలు ఇప్పటినుండి వార్డులలో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే, నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ కోఆర్డినేటర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూములశ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు పట్టణ మాజీ అధ్యక్షులు గంగి శెట్టి రాజు పట్టణ తాజమాజీ కాన్సిలర్ పైల వెంకట్ రెడ్డి నల్ల సుమన్ కో కన్వీనర్ బొరగల సారయ్య కొలిపాక వెంకటేష్ సీనియర్ నాయకులు యాంసాని శశిధర్ నరాల రాజశేఖర్ సబ్బని రమేష్ తిప్పబతిని రాజు పదారి కొమురయ్య భాస్కర్ యాదవ్ కుసుమ సమ్మయ్య యాల రాజిరెడ్డి చల్ మోహన్ బూత్ అధ్యక్షులు తాళ్ళపల్లి దేవేంద్ర సబ్బని మాధవి ఆవుల సదయ్య క్యాసా వెంకటేశ్ అయిత సందీప్ గరిగే శివకృష్ణ నీలం రవీందర్ కాపర్తి అనిల్ కొలుగూరి అనిల్ మల్లెల సరిత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారు

- నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలియజేస్తూ,

చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



**కరీంనగర్, జూన్ 6(నినాదం న్యూస్)** కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రకటించిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పై అభ్యంతరాలు, తెలుపుతూ బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేల సత్పతి ని కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్తగా కలిసిన గ్రామపంచాయతీలను కలుపుకొని ఏర్పడిన నగరంలోని డివిజన్ల పునర్విభజన లోపభుయిష్టంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉందని మీకు విన్నపిస్తూ... మున్సిపల్ రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరులో లోపాలను వివరించారు. సంబంధిత ప్లానింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకుండా విభజనను భౌగోళిక నైసర్గిక స్వరూపంలో కాకుండా ఇంటి నెంబర్ల వారీగా కాగితాలపై విభజన ప్రక్రియ కొనసాగించారన్నారు. స్థానిక ప్రజల జీవన విధానాలపై ఎలాంటి అవగాహన లేకుండా ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా విభజించడం కరీంనగర్ అస్తిత్వాన్ని విచ్ఛిన్నం చేసేదిగా ఉందన్నారు.ఇలా విభజించడం వలన మానవ సంబంధాల మధ్య విభేదాలు ఏర్పడడంతో పాటు మౌలిక సదుపాయాల నిర్వహణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, విద్యుదీపాల ఏర్పాటు, అభివృద్ధి పనుల తారతమ్యాలు తలెత్తి ప్రజలకు తరచూ ఇబ్బందులు ఉంటాయని విన్నవించారు. నగర పాలక సంస్థ ప్రకటించిన 66 డివిజన్లలో తెలిపిన ఇంటి నెంబర్లకు సంబంధించిన ఓటర్ల సంఖ్య పూర్తిగా అసంబద్ధంగా ఉంది. ఆసలైన ఓటర్ల సంఖ్య సుమారు 3,35,592 గా లెక్కలు చూపారన్నారు. డివిజన్ వైజ్ గా చూపించిన ఓటర్ లిస్టులో చాలా తేడాలు ఉన్నాయి ప్రతి డివిజన్లో ఐదువేల ఓటర్లు ఉండే విధంగా చూపించినారు కానీ కొన్ని డివిజన్లో 2000 మరియు 3000 మాత్రమే ఉన్నాయి మరికొన్ని డివిజన్లో 7000 మరియు 8000 ఉన్నాయి ఇవి ఏవి కూడా పట్టించుకోకుండా మున్సిపల్ రెవెన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు వారి ఇష్టానుసారంగా డిలిమిటేషన్ ప్రక్రియ చేసినారు ఇట్టి డీలిమిటేషన్ పై వెంటనే విచారణ జరిపించి తప్పుడు సమాచారంతో కరీంనగర్ నగరంలో ఉన్న ప్రజలను మరియు నాయకులను ఆందోళనకు గురిచేసిన అధికారులపై చర్య తీసుకోవాలి అని విన్నవించడం జరిగింది సంబంధిత డివిజన్ల విభజన ప్రక్రియ చేపట్టడానికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 పీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ ఉండడం సరికాదు. అయినా చాలా డివిజన్లో 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా ఒకే డివిజన్ వచ్చేలా అధికారులు ప్రక్రియ నిర్వహించారు. ఇది నియమావళికి పూర్తిగా విరుద్ధమని కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను సుసంపన్నం చేసింది పద్యమే

### దాస్యం సేనాధిపతి, ప్రముఖ కవి, విమర్శకులు




**కరీంనగర్, జూన్ 6(నినాదం న్యూస్):** తెలుగు భాషకే వన్నెతెచ్చిన పద్యం ద్వారా తెలుగు భాషలో పట్టు, భాషా సౌందర్యం, జీవన విలువల బోధన, భాషపై మక్కువ లాంటివి అనుభవంలోకి వస్తాయని తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాస్యం సేనాధిపతి అన్నారు. ఈ రోజు నాగేశ్వరా డిగ్రీ పిజీ కళాశాల సమావేశ మందిరంలో తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం కరీంనగరం శాఖ నిర్వహించిన తెలుగు పద్య పఠన పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, తెలుగు పద్యాలను నేటి పిల్లలకు పరిచయం చేయాలని, మాతృభాష మాధుర్యాన్ని ఆస్వాదించాలని కోరారు. సమావేశ అధ్యక్షులు డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఆంగ్ల మాధ్యమ వరదలో తెలుగు కొట్టుకుపోతున్నదని, రేపటి తరానికి తెలుగు భాష పట్ల ఆదరణ తగ్గుతోందని, తెలుగు భాషలో పద్యాలను నేర్పడం ద్వారా పిల్లలకు భాష పట్ల అభిరుచి పారుతుందని అన్నారు. మాతృభాష తెలుగుతో పాటు జాతీయ భాష హిందీ, అంతర్జాతీయ భాష ఆంగ్లం తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. తెలుగు మాట్లాడితే అవమానకరం అనే భావనలు తొలగిన నాడే మన మాతృభాషకు ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. న్యాయ నిర్ణేతలు అన్నాడి గదేందర్ రెడ్డి, పండితులు రామ్మోహన్ శర్మలు మాట్లాడుతూ, పోటీల నియమనిబంధనలు తెలియజేశారు. పద్యాన్ని స్పష్టంగా, రాగ యుక్తంగా పఠనం చేయడం పిల్లలు నేర్చుకోవాలన్నారు. తెలంగాణ తెలుగు భాష సంరక్షణ సంఘం కార్యదర్శి, కోశాధికారి అనుముల దయాకర్ సమన్వయకర్తగా సేవలు అందించి పోటీల నిర్వహణను సజావుగా నడిపించారు. ఈ కార్యక్రమంలో పోటీదారులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం కల్పించాలి

### -యువజన సంఘం నేత రాచపల్లి సాగర్



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణ చేపడితే మాదిగ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాచపల్లి సాగర్ రాచపల్లి వంశీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నతమైన పదవులు, మంత్రి పదవులు మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకుండా అణిచివేత ధోరణి ప్రదర్శిస్తున్నాయని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రి పదవి మాల సామాజిక వర్గానికి చెందిన సుద్దాల దేవయ్యకు మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ మంత్రివర్గంలో అదే మాల సామాజిక వర్గానికి చెందిన కొప్పుల ఈశ్వర్ కు మంత్రి పదవి ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాటికొండయ్య రాజయ్యకు మంత్రి పదవి ఇచ్చినట్టే ఇచ్చి తనకు తెలియకుం డానే మంత్రి పదవి నుండి తొలగించి మాదిగ సమాజాన్ని అవమాన పర్చడం జరిగిందన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు

### -జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

### -ప్రశాంతంగా కొనసాగుతున్న రెవెన్యూ సదస్సు



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి సదస్సులు జమ్మికుంట మండలంలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం తీసుకు వచ్చిందని దీనిపై గతంలోనే రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో కొన్ని అవకతవకలు జరగడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పోర్టల్ ను తొలగించి దాని స్థానంలో భూభారతి పోర్టల్ ను తీసుకు వచ్చిందని ఇందులో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలను అందిస్తుందని తెలిపారు. భూభారతి సమస్యలపై ప్రజలు తమ విన్నపాలను సదస్సులో అందించాలని సూచించారు. మూడు రోజులుగా మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో రైతులు ప్రజలు వారి సమస్యలపై భారీ సంఖ్యలో పాల్గొని వినతి పత్రాలు అందించారని తెలిపారు. తమ పరిధిలో ఉండే సమస్యలను తక్షణమే విచారణ చేసి పరిష్కరిస్తామని ఇక్కడ పరిష్కారం కానీ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ లోని ధర్మారం, కొత్తపల్లి, రామన్నపల్లి గ్రామాలలో భూభారతి సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని మీ సదస్సులో 167 మంది తమ తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ సత్యనారాయణ సర్వేర్ మనోజ్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెర వేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం
- లబ్ధిదారులు పాత లావణ్య దామోదర్



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్) :** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం సంతోషంగా ఉందని మున్సిపల్ పరిధిలోని ధర్మారం లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న గౌడ్. జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరికా శివకుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పాత లావణ్య దామోదర్ తమ నిర్మాణ పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గత దశాబ్ద కాలంగా ఎంతో మంది నిరుపేదలు నిలువ నీడ లేక గత ప్రభుత్వం చుట్టూ తిరిగిన ఫలితం లేదని పేదలకు అందిస్తానని నేర్పించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎవరికి కేటాయించకుండా పక్కన పడేశారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 18 నెలలు అవుతుందని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మరవకుండా రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నాడని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగి స్తున్నారని అన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.. లావణ్య దామోదర్**

గత ప్రభుత్వాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎన్నోసార్లు దరఖాస్తులు చేసుకుందామని అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ తిరిగిన ఫలితం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను అందించి పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మేము దరఖాస్తు చేసుకుంటే మాకు ఇంటిని మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మారపల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# జుహా ఆగయా...

## త్యాగానికి ప్రతీక బక్రీద్

ఇబ్రహీంను స్మరించుకోనున్న ముస్లింలు
**శక్తి మేరకు ఖుర్బానీ పంపిణీ**
నేడు బక్రీద్ పర్వదినం



త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుంది.... దైవ పరీక్షల్లో కట్టుకున్న భార్యను వదిలి, కన్న కొడుకు ప్రాణాలను బలిచ్చేందుకు సిద్ధపడిన మహనీయుడి త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సుమారు ఐదు వేల ఏళ్ల క్రితం అల్లాహ్ కటాక్షం కోసం కట్టుకున్న భార్యను, కన్న బిడ్డను త్యాగం చేయాలనుకున్న ఆయన భక్తి భావం స్థిర స్థాయికి నిలిచిపోయింది. దైవ పరీక్షలకు ఎదురు నిలిచి ముస్లింల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నాడు ఇబ్రహీం. సనాతన ఆచారాలు, మూఢ విశ్వాసాలను దూరం చేస్తూ ఆదర్శ సమాజాన్ని నెలకొల్పాలనుకున్న ఇబ్రహీం వైఖరి ఆ కాలంలో సంప్రదాయ వాదుల ఆగ్రహానికి కారణమైంది. దీంతో అభ్యుదయ సమాజ నిర్మాణం కోసం ఇబ్రహీం దేశ సంచారిగా జీవితం గడిపాడు. సంచార జీవితం సాగిస్తున్న ఇబ్రహీంకు నమ్మిన అల్లాహ్ నుంచి కూడా పరీక్షలు తప్పలేదు. అప్పటి నుంచి ఆయన అనితర సాధ్యమైన త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ (ఈదుల్ జుహా) పర్వదినం జరుపుకుంటారు. ఈ క్రమంలో ఈ నెల 07న రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకోనున్నారు.

-జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

### కుమారుడి బలిదానంతో....

ప్రజల హృదయాల్లో ఇబ్రహీం చిరస్థాయిగా నిలిచి పోవడానికి అల్లాహ్ మరో పరీక్ష విధించాడు. తన కొడుకును బలివ్వమని కోరాడు. ఈ విషయాన్ని తన కుమారుడైన ఇస్మాయిల్ సంతోషంగా అంగీకరించాడు. ఇస్మాయిల్ను బలిచ్చేందుకు మీనా కొండ వద్దకు తీసుకు వెళ్ళాడు. అక్కడ కళ్లకు తెల్లని గుడ్డ కట్టుకుని కుమారుడిని చేధించేందుకు కత్తి ఎత్తగానే చలించిపోయిన అల్లాహ్ ఇస్మాయిల్ స్థానంలో గొర్రె పొట్టేలును ఉంచాడు. ఇస్మాయిల్ సజీవంగా కనిపించడంతో ఇబ్రహీం ఆశ్చర్యానికి గురయ్యాడు. ఈ త్యాగానికి పరాకాష్టగా నిలిచిన ఇబ్రహీం జీవితాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారు.



### బక్రీద్ పర్వదిన ఆచరణ..

ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం జిల్హాజ్ పర్వదినాన్ని జరుపుకుంటారు. ఖుర్బానీ చేసిన అనంతరం ముస్లింలు హజ్రత్ ఇబ్రహీం మాదిరిగానే దైవప్రీతి కోసం తమ ధనాన్ని, ప్రాణాన్ని సమస్థమూ త్యాగం చేయడానికి సిద్ధమేనని నిరూపించుకుంటారు. ఖుర్బానీ ఇస్లాం ఆజ్ఞలలో ఒక ముఖ్యమైనదని దైవ ప్రవక్త మహమ్మద్ (సఆసం) ఆదేశించాడు. బక్రీద్ రోజున ముస్లీంలు నమాజ్ చేసిన అనంతరం ఖుర్బానీ (మాంసం) ఇస్తారు.

### ఖుర్బానీతో లాభాలు..



బక్రీద్ పండుగ రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లీం సోదరులకు ఎంతో పుణ్య ఫలం లభిస్తుందట. ఖుర్బానీ ఇచ్చేవారికి జంతువులపై ఉండే వెంట్రుకలకు పది రేట్లు పుణ్యఫలాలు దక్కుతాయన్నది సారాంశం. ఖుర్బానీ ఇచ్చే అతను తను బలి చేసే జంతువు రక్తం భూమి మీద పడకముందే తాను చేసిన పాపాలకు మోక్షం లభిస్తుందని వారి నమ్మకం. పండగ రోజు నమాజ్ అనంతరం ఆర్థిక స్తోమత ఉన్న వారంతా విధిగా ఖుర్బానీ ఇవ్వాలి. ఇందు కోసం పూర్తిగా ఒక సంవత్సరం నిండిన ఆరోగ్యకరమైన మేక లేదా గొర్రె ఏదైనా దైవ మార్గంలో సమర్పించాలి.



### ఉపవాసం ఉంటే
## ఎంతో పుణ్యం...

**ఎండి మజీద్ ఖాన్ ,మాజీ కో ఆప్షన్ మెంబర్ మహాముత్తారం (జయశంకర్ భూపాలపల్లి జిల్లా)**



బక్రీద్ పండుగకు ముందు రోజు ఉపవాసం ఉంటే పుణ్యం లభిస్తుంది. జలహాజ్ నెలలో ఉపవాసం ఉంటే ఒక ఏడాదంతా ఉపవాసం చేసినంత పుణ్యం చేకూరుతుంది. ప్రతి ఒక్కరు పేదలకు ఖుర్బానీ పంపిణీ చేయాలి. తక్బీర్ పలుకుతూ ఈద్గాకు వెళ్లాలి. అల్లాల్లాహు అల్లాహు అక్బర్ వలిల్లా ఈల్ మమ్ద్ అని గట్టిగా చదువుతూ ఈద్గాకు వెళితే పుణ్యం వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఏటా బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటాం.

---

6లోపు డిన్నర్ చేయడం వల్ల

# ఇన్ని లాభాలా..?

## హీరోయిన్ల హెల్త్ సీక్రెట్ ఇదేనట..!

ఆరోగ్యనిపుణులు అభిప్రాయం ప్రకారం.. సాయంత్రం 6 లేదా 7 గంటలలోపు డిన్నర్ ముగించేవారు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటారని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే రాత్రి 6 గంటలలోపు రాత్రి భోజనం ముగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాయంత్రం 6 లోపు భోజనం చేయడం వల్ల పడుకునే లోపే ఆహారం పూర్తిగా జీర్ణం అవుతుంది. దీని వల్ల అజీర్తి, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు రావు. బరువు తగ్గేందుకురాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయి. అదే లేటుగా తింటే కొవ్వు పేరుకుపోతుంది. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది.



నిద్రరాత్రిపూట త్వరగా భోజనం చేయడం వల్ల జీర్ణ వ్యవస్థపై భారంపడదు. దీని వల్ల శరీరానికి కావాల్సిన విశ్రాంతి లభిస్తుంది. దీంతో నిద్ర బాగా పడుతుంది. నిద్రలేమి తగ్గుతుంది. షుగర్ కంట్రోల్సాయంత్రం పూట త్వరగా డిన్నర్ చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. డయాబెటిస్ రిస్క్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంరాత్రిపూట తొందరగా తినడం వల్ల గుండె ఆరోగ్యంగా మారుతుంది. లేటుగా తింటే బీపీ, కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరుగుతాయి. ఇవి గుండె జబ్బులకు కారణం అవుతాయి. యాసిడ్ రిఫ్లెక్స్పడుకునే ముందు తినడం వల్ల ఫుడ్ సరిగా జీర్ణం అవ్వదు. దీంతో యాసిడ్ రిఫ్లెక్స్, గుండెలో మంట వంటి సమస్యలు వస్తాయి. 6లోపు డిన్నర్ చేస్తే ఈ సమస్యలురావు. ఆకలి కంట్రోల రాత్రి పూట త్వరగా తినడం వల్ల అతిగా తినడం కంట్రోల్ అవుతుంది. ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో ఓవరాల్ హెల్త్ మెరుగుపడుతుంది. మానసిక ఆరోగ్యంరాత్రిపూట త్వరగా తినడం వల్ల బాగా నిద్రపడుతుంది. దీని వల్ల శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఒత్తిడి తగ్గుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉండొచ్చు.

# స్పీడ్‌గా బరువు తగ్గి.. స్లిమ్‌గా అవ్వాలనుకుంటున్నారా..?

**బరువు తగ్గడం అనేది కష్టంతో కూడుకున్న పని.. అయినప్పటికీ, కొన్ని ఆహారపు అలవాట్లు, జీవన శైలి మార్పులతో ఎంతో సింపుల్గా వెయిట్ లాస్ అవ్వచ్చు అంటున్నారు నిపుణులు.బరువు తగ్గే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించడం వల్లనే మంచి ఫలితాలు పొందగలుగుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజు తప్పకుండాఫైబర్ అతిగా ఉండే ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునేవారు తప్పకుండా కొన్ని రకాల డ్రింక్స్ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.**

బరువు తగ్గాలని ప్రయత్నించే ప్రతిరోజూ ఉదయాన్నే నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం, తేనె గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా తగ్గిపోతాయి. ఇలా ప్రతిరోజు ఈ నీటిని తాగడం వల్ల ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులైన దరిచేరమని కొంతమంది ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పరగడుపున ఒక నిమ్మకాయ రసం గ్లాసుడు నీళ్లలో కలుపుకుని కొంచెం తేనె వేసుకుని తాగడం వల్ల అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి మేలు చేస్తుంది. క్రమంగా ఈ అలవాటు మీ బరువును కంట్రోల్ చేస్తుంది. త్వరలోనే బరువు తగ్గుతారు. ఈ అలవాటు వల్ల రోజంతా ఉత్సాహంగా చలాకీగా ఉంటుంది. నిమ్మకాయ వల్ల నోటి అరుచి, పైత్యం తగ్గుతాయి. ప్రతిరోజు నిమ్మరసం తాగడం వల్ల శరీరంలో ఉన్న అధిక వేడి సైతం దూరం చేస్తుంది.



---

నినాదం
## మార్కెట్

ఎఫ్‌డీ చేయాలనుకునే వారికి షాక్..

# త్వరలో వడ్డీ రేట్ల తగ్గింపు?

**ఆర్‌బీఐ రేటు తగ్గింపు తర్వాత బ్యాంకులు సాధారణంగా తమ డిపాజిట్, రుణ రేట్లను సవరిస్తాయి. ఈ చర్యలు వెంటనే తీసు కోవు. కొన్ని రోజుల సమయం తర్వాత పెంచుతాయి.ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల్లో జరిగిన రెండు ద్రవ్య విధాన సమీక్షలలో ఆర్‌బీఐ ఇప్పటికే రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని తర్వాత బ్యాంకులు కూడా తమ డిపాజిట్, రుణ వడ్డీ రేట్లను తగ్గించాయి. అయితే అనేక అగ్ర బ్యాంకులు ఇప్పటికీ 6.5 శాతం నుంచి 7.25 శాతం వరకు ఎక్కువ కాలపరిమితి (5 సంవత్స రాల కంటే ఎక్కువ) ఎఫ్‌డీ రేట్లను అందిస్తున్నాయి. కానీ ఈ స్థాయి రేటు ఎక్కువ కాలం ఉండదని, ఆర్‌బీఐ నిర్ణయం మేరకు త్వరలో బ్యాంకులు వడ్డీ రేట్ల తగ్గింపు నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.**



పెట్టుబడిదారులు ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే లేదా త్వరలో మెచ్యూర్ అవుతున్న ఎఫ్‌డీ కలిగి ఉంటే రాబోయే కొన్ని సంవత్సరాలపాటు అధిక రేటుకు మీ డబ్బునులాక్ చేసుకోవడానికి 2025లో ఇదే మీకు చివరి అవకాశమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న బ్యాంక్ ఇప్పటికీ 3 నుండి 5 సంవత్సరాల కాలపరిమితికి 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆఫర్ చేస్తుంటే మీ నిధులలో కొంత భాగాన్ని ఆ రేటుకు పెట్టుబడి పెట్టడానికి పరిగణించాలని సూచిస్తున్నారు. పెట్టుబడి దారులు కొంత ఫ్లెక్సిబిలిటీని కొనసాగించడానికి మీ ఎఫ్‌డీలను వేర్వేరు మెచ్యూరిటీలతో (1, 2, 3, లేదా 5 సంవత్సరాలు) భాగాలుగా విభజించాలని నిపుణులు చెబుతున్నారు. ఈ విధంగా భవిష్యత్తులో రేట్లు మళ్లీ పెరిగితే, మీరు మొత్తం డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకుండా కొంత భాగాన్ని మెరుగైన రేట్లకు తిరిగి పెట్టుబడి పెట్టవచ్చని స్పష్టం చేస్తున్నారు.సీనియర్ సిటిజన్లు ఎఫ్‌డీలపై అదనంగా 0.50% పొందుతారు. అలాగే ఆర్బీఐ ఇటీవల ఆశ్చర్యకరంగా నగదు నిల్వ నిష్పత్తి (సీఆర్ఆర్)లో 50 బీపీఎస్ కోత ప్రకటించింది. డిసెంబర్ 2024లో కూడా ఆర్‌బీఐ సీఆర్ఆర్‌ను 50 బీపీఎస్‌ను తగ్గించి 4 శాతానికి తగ్గించింది. సీఆర్ఆర్ తగ్గింపు ప్రయోజనాన్ని పొందడానికి 3 నెలల నుంచి 3 సంవత్సరాల కాలపరిమితి గల బాండ్ పథకాలలో పెట్టుబడి పెట్టాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. సెప్టెంబర్ 2025 నుంచి ప్రారంభమయ్యే విధంగా ఆర్‌బీఐ సీఆర్ఆర్‌లో 100 బేసిస్ పాయింట్లు తగ్గించి ఒక్కొక్కటి 25 బేసిస్ పాయింట్ల చొప్పున నాలుగు విడతలుగా 3 శాతానికి తగ్గింపును ప్రకటించింది.




# ఆర్బీఐ ఎఫెక్ట్.. ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం

### బ్లాక్‌బస్టర్ ఫ్రైడే..




ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడే ని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతోపాటు నగదు నిల్వ నిష్పత్తి తగ్గిం పుతో ఇవాళ (జూన్ 6)న భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్‌ను నమోదు చేసింది.

శుక్రవారం వారాంతంలో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది.నిఫ్టీ 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్1.2 శాతం పెరిగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్లనుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది.

ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం EMIలను తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతో పాటు, బంగారు రుణాలకు సంబంధించి లోన్ టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85%కి పెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి.

ఆర్బీఐతాజా నిర్ణయం..


బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీని ఇంజెక్ట్ చేయడానికి దోహద పడింది. ఆర్బీఐ.. CRRని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు తగ్గించి 3%కి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది.

ఆర్బీఐ తాజానిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది.

నిఫ్టీలోఅత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్‌ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్‌టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

ఇవాళ బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (BSE)లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, SBI కార్డ్స్, మహారాష్ట్ర స్కూటర్స్, MCX ఇండియా, AU స్మాల్ ఫైనాన్స్, HDFC AMC, HDFC బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, SRF, APL అపోలో, వెల్‌స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉన్నాయి.

అమెజాన్ వినూత్న
## ప్రయోగం..
ఇకపై రోబోలతో డోర్ డెలివరీ



ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ ఖర్చులు తగ్గించుకునే పనిలో భాగంగా సరికొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. డెలివరీ బాయ్స్ స్థానంలో హ్యూమనాయిడ్ రోబోలను పనిలో పెట్టాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి బ్యాక్ గ్రౌండ్, టెస్టింగ్ నడుస్తోంది. హ్యూమనాయిడ్ పార్క్ పేరుతో ఇప్పటికే కొన్ని రోబోలను తయారు చేసింది. వాటిని శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆఫీస్‌లో పరీక్ష చేస్తోంది. ఓ టీ షాపు సైజు ఉండే ప్రదే శంలో వాటిపై ప్రయోగాలు జరుపుతోంది. ఈ ప్రయోగాలు సక్సెస్ అయితే.. రోబోలు ఫీల్డ్‌లోకి దిగనున్నాయి.
డెలివరీ వ్యాన్లలో ప్రయాణం చేసి.. ఇంటింటికి తిరిగి డెలివరీ ఇవ్వనున్నాయి. డెలివరీ ఏజెంట్లతో పాటు డెలివరీకి వెళ్లనున్నాయి. ఓ అడ్రస్‌లో డెలివరీ ఏజెంట్ పార్సిల్ డెలివరీ చేస్తే.. మరో చోట రోబోలు పార్సిల్‌లను డెలివరీ చేయనున్నాయి. ఇలా చేయటం ద్వారా డెలివరీ స్పీడ్ పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది. ఇక, ఈ రోబోల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) సాఫ్ట్‌వేర్‌ను అమెజాన్ డెవలప్ చేస్తోంది. మరికొన్ని నెలల్లో రోబోలు మనుషుల్లా పార్సిల్స్ డెలివరీ చేయడానికి సిద్ధమవనున్నాయి.

ఆర్డర్లపై అదనపు ఛార్జీలు
కస్టమర్లకు షాక్ ఇచ్చేలా అమెజాన్ కొత్త రూలును అమల్లోకి తెచ్చింది. ఇకపై కస్టమర్ల ఆర్డర్లపై మార్కెట్ ప్లేస్ ఫీజు కింద 5 రూపాయల చొప్పున వసూలు చేయనుంది. అమెజాన్ సైట్ ద్వారా వస్తువుల్ని ఆర్డర్ పెట్టుకునే వారికి ఈ ఛార్జీలు వర్తిస్తాయి. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రైబర్లకు కూడా ఇందులో ఎలాంటి మినహాయింపు లేదు. బ్లింకిట్, స్విగ్గీ, జెప్టో బాటలోనే అమెజాన్ కూడా నడుస్తోంది. అమెజాన్ మెయిన్ కాంపిటీటర్ అయిన ఫ్లిప్‌కార్ట్ కూడా గత సంవత్సరం నుంచి మార్కెట్ ప్లేస్ ఫీజు కింద 3 రూపాయల ఛార్జీలను కస్టమర్ల దగ్గరనుంచి వసూలు చేస్తోంది.

# ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమే

- రైతును రాజుగా చేసే దిశగా గత సర్కార్ కృషి
- ఆయిల్ ఫాం ఫలాలతో రైతుల ఆర్థికాభివృద్ధి
- కాంగ్రెస్ పాలనలో ఆకాశం వైపు చూస్తున్న రైతులు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జూన్ 6 (నినాదం న్యూస్):** ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గత బీఆర్ఎస్ సర్కార్‌లో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలోచన చేశారని ఆయన గుర్తు చేశారు. మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా నీళ్లు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెట్టుబడి సాయం అందించారని ఆయన తెలిపారు. ఒకే పంటకు పరిమితమైన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు.కేసీఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేసిండో అర్థం అవుతుందన్నారు. అయితే ఈనాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు నీళ్లు అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడం అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందని, కనీసం పంట కొనేవాళ్లు కరువయ్యారని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన రైతులకు మేలు చేశారని, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యత




- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్
- 100రోజుల ప్రణాళిక లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**సుల్తానాబాద్, జూన్ 06(నినాదం న్యూస్):** పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పష్టం చేశారు. వారి ఆరోగ్య సంరక్షణ కొరకై ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఒక మార్పు అభివృ ద్ధికి మలుపు, స్వచ్ఛతపై తొలి అడుగు 100రోజు ల ప్రణాళిక లో భాగంగా గర్రెపల్లి ప్రాథమిక ఆరో గ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మంది పారిశుద్ధ్య కార్మికులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పట్టణంలోని వీధులను పరిశుభ్రంగా ఉండటానికి కృషి చేస్తున్నారని, వారు దేవుళ్ళు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలీముద్దీన్,డాక్టర్ సింధుజ, సంతోష్, మహేంద ర్, భారతి, ఏఎన్ఎం సరస్వతి, తోపాటు మున్సిప ల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివేక్ సరోజన దంపతుల పెండ్లి రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

**చెన్నూర్ జూన్ 6 (నినాదం న్యూస్):** చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజన దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూర్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సరోజన దంపతులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## నాగరాజు త్యాగం మరువలేనిది

**మంథని టౌన్ జూన్ 06 (నినాదం న్యూస్)**ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మంథని పట్టణానికి చెందిన అమర జీవి నాగరాజు త్యాగం మరువలేనిదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ పేర్కొన్నారు. శుక్రవారం నాగరాజు 12వ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్మాస్ ప్రభాకర్,వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని వివిధ హోదాల్లో ఉన్న వైశు



్యలు అధిక సంఖ్యలో పాల్గొని నాగరా జుకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఇంటర్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని టౌన్ జూన్ 06 (నినాదం న్యూస్)**తెలంగాణ గిరిజన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీ విభాగంలో 10, ఎంపీసీ విభాగంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.పదవ తరగతి ఉత్తీర్ణత అయిన బాలికలు ఈనెల 16 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమెసూచించారు.పూర్తి వివరాలకు 9652267502 సంప్రదించ గలరని తెలిపారు.

## గట్టు మల్లన్న స్వామిని దర్శించుకున్న మనాలి



గోదావరిఖని జూన్ 06 (నినాదం న్యూస్): చెన్నూరు నియోజకవర్గంలోని వేళల గ్రామంలో విశ్వాస భక్తితో ఆరాధించబడుతున్న శ్రీ గట్టు మల్లన్న స్వామి వారిని రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్వామివారిని దర్శించుకుని కుటుంబానికి, ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులపై ఆలయ కమిటీతో చర్చించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ శ్రీ గట్టు మల్లన్న స్వామి దివ్య క్షేత్రం నమ్మకానికి, భక్తికి ప్రతీక. ఇక్కడి పూజలు మనసుకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తాయి. భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాల్లో మా వంతు సహకారం కొనసాగిస్తాం" అని తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



-వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరిమహేందర్

**సుల్తానాబాద్, జూన్ 06 (నినాదం న్యూస్):** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నా అని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో కందు కూరి ప్రకాష్ రావు పద్మ దంపతుల పెళ్లిరోజు ను పురస్కరించుకొని వికలాంగులకు అన్నదానం చే శారు.ఈ సందర్భం గా మహేందర్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లి రోజులను పురస్క రించుకొని వికలాంగుల కు అన్నదానం చేయాల న్నారు, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయటం లో ఎంతగానో తృప్తి ఉంటుందన్నారు.అమెరికా లో పెళ్లి రోజు వేడుకలు జరుపుకుంటున్న ప్రకాష్ రావు పద్మ దంపతులకు వికలాంగులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో రిటైర్డ్ డి ఎల్ పి ఓ అబ్దుల్ షమీం, కాంగ్రెస్ పార్టీ యువ లీడర్ బిరుదు కృష్ణ, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థా పక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్, సాజిద్ సెం టర్ ఇంచార్జ్ శ్రీనివాస్ సభ్యులు దేశెట్టి రమేష్ సిబ్బంది పలువురు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లలో మంథని పీఏసిఎస్ రికార్డ్ బ్రేక్

- 4.26లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ
- అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని జూన్ 6 (నినాదం న్యూస్):** వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయి ధాన్యం కొనుగోళ్లు జరిపి పాత రికార్డులు బ్రేక్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. జిల్లాలోనే మంథని పీఏసిఎస్ అధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ గత ఐదేళ్లలో అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు జరుపుతూ వస్తోంది. ఈసారి మంథని పీఏసిఎస్ 4లక్షల 26వేల 860 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా మంథని సహకార సంఘం కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులను దళారుల భారి నుంచి ధగా పడకుండా కాపాడేందుకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాల ద్వారా ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా సహకార సంఘాల పటిష్ట అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని అన్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామగ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరూ ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈసారి పక్కా ప్రణాళిక తో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు జరిపామని అన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ఈసారి ప్రశాంతంగా కొనుగోళ్లు జరిపామన్నారు. ఈ రబీ సీజన్ లో సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (35) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రభీ 2021 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 4414 మంది రైతుల నుంచి 3లక్షల 64వేల031 క్వింటాళ్ళు సేకరించి రూ.68 కోట్ల 70 లక్షల70వేల612 వ్యాపారం చేశామని తెలిపారు. ఖరీఫ్ 2021-22 సీజన్ లో32 కేంద్రాలు 4844 మంది రైతులు 3లక్షల 19వేల879 క్వింటాళ్ళు సేకరించి 62కోట్ల31లక్షల95వేల424 వ్యాపారం చేశామని, రభీ 2022 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 2649 మంది రైతుల నుంచి 1లక్ష 79వేల476 క్వింటాళ్ళు సేకరించి 35కోట్ల17లక్షల40వేల816 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2022-23 సీజన్ లో34 కేంద్రాలు 5009 మంది రైతులు 3లక్షల 48వేల044 క్వింటాళ్ళు సేకరించి 71కోట్ల34లక్షల11వేల740 వ్యాపారం చేశామని, రభీ 2023 సీజన్ లో 33 కేంద్రాలు నిర్వహించి 3820 మంది రైతుల నుంచి 3లక్షల 63వేల360 క్వింటాళ్ళు సేకరించి 74కోట్ల28లక్షల80వేల560 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2023-24 సీజన్ లో33 కేంద్రాలు 3117 మంది రైతులు నుంచి2లక్షల 28వేల932 క్వింటాళ్ళు సేకరించి 46కోట్ల97లక్షల17వేల232 వ్యాపారం చేశామని, రభీ 2024 సీజన్ లో 37 కేంద్రాలు నిర్వహించి 5109 మంది రైతుల నుంచి 3లక్షల 68వేల248 క్వింటాళ్ళు సేకరించి, 75కోట్ల40లక్షల55వేల408 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2024-25 సీజన్ లో35 కేంద్రాలు నిర్వహించి5216 మంది రైతులు నుంచి 3లక్షల 69వేల823 క్వింటాళ్ళు సేకరించి 85కోట్ల13లక్షల19వేల511 వ్యాపారం చేశామని, ఈ రభీ 2025 సీజన్ లో 35కేంద్రాలు నిర్వహించి 5148 మంది రైతుల నుంచి 4లక్షల 26వేల860 క్వింటాళ్ళు సేకరించి రూ.98కోట్ల 46లక్షల 11వేల472 వ్యాపారం చేశామని తెలిపారు. ఈ రభీ సీజన్ లో విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.నరేష్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు, సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష పూరితంగా జనం సాక్షి ఎడిటర్ పై కేసు



**మంచిర్యాల ప్రతినిధి , జూన్ 6( నినాదం న్యూస్)** జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేగ సత్యం, పింగిళి సంపత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహము ముందు పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూజోగులంబా జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి సంపాదకులు రెహమాన్ గారిపై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పర్యా వరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐజెయు కౌన్సిల్ మెంబర్ కాచం సతీష్,కోశాధికారి కె వంశీ కృష్ణ , సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు ,నాయకులు డబ్బేటి తిరుపతి , ఉదయ్ కుమార్,బిరుదులు దేవరాజ్,సాక్షి రాజేష్ ,ఆవుల శ్రీధర్ , కలవల శ్రీనివాస్,సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ ,జనంసాక్షి రిపోర్టర్లు నరేందర్‌గౌడ్, సత్యనారాయణ తదితరులు ప్రతిదిన్ పాల్గొన్నారు.

## బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు
- ఏర్పాటు చేశాం
- జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్



**జమ్మికుంట, జూన్ 6 (నినాదం న్యూస్) :** బక్రీద్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని బిజిగిరి షరీఫ్ దర్గా వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని రామకృష్ణ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ముందుగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు హుజరాబాద్ ఏసిపి మాధవి సూచనలతో బిజిగిరి షరీఫ్ దర్గా వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుమారు 70 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను అహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని లేదా 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఉర్సు దర్గా ప్రాంతంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాటు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు.

## ఆసిఫాబాద్‌లో ప్రొటోకాల్ రగడ

- అధికారులను సస్పెండ్ చేయాలని కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్యే కోవ లక్ష్మీ నిరసన
- బీఆర్ఎస్ నాయకులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు డిమాండ్
- కలెక్టరేట్ వద్ద ఉధృతం



**ఆసిఫాబాద్,జూన్6 (నినాదం న్యూస్):** ప్రోటోకాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే ధర్నా చేపట్టారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామని సీఎం చెప్పారు. కానీ సంబంధిత అధికారులు ఇండ్ల మంజూరు వివరాలను అడిగితే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాలేదని తన చెప్పారు. కానీ తనకు కనీసపు సమాచారం ఇవ్వకుండా మరోవైపు ఎలాంటి అర్హత లేని కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ లబ్ధిదారుల హక్కులు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాల్ని జిల్లా కలెక్టర్ కు తెలియకుండా జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఆదివాసీ మహిళ ఎమ్మెల్యే నైనా తనపై ఈ విధంగా చిన్నచూపు చూడటం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర అవకతవకలు జరిగాయని. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయకుండా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేశారని, ఈ విషయం కలెక్టర్ కు తెలిసిన పట్టనట్లు వ్యవహరి స్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ కలెక్టరేట్. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎలాంటి ఎన్నో అభివృద్ధి పనులు సాధించిన తనను ఈ విధంగా అవమానిస్తారా. అంటూ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కలెక్టరేట్ ఎదుట ఉన్న బారికేడ్లను తోసి కలెక్టర్ కార్యాలయం లో వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కాసేపు ఉధృత కలెక్టరేట్ వద్ద ఉధృత పరిస్థితి నెలకొంది. తర్వాత అక్కడే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ప్రోటోకాల్ పాటించని ఎంపీడీవో. హౌసింగ్ ఏఈ లతో గ్రామ కార్యదర్శుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.పలు డిమాండ్ తో పాటు ప్రొటకల్ పాటించాలని వినతి పత్రం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ కు ఎంఎల్ఏ కోవ లక్ష్మి అందజేశారు.

## భూభారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్



**ఆసిఫాబాద్ జూన్ 6 (నినాదం న్యూస్):** ప్రభుత్వం చేపట్టిన భూ భారతి ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం సింగారావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలపై వివరంగా దరఖాస్తులు సమర్పించాలని, రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను కేటగిరీల వారిగా రిజిస్టర్లు నమోదు చేసి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు తో పాటు భూమికి సంబంధించిన పత్రాలను జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దాశరథి శత జయంతిని

# కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోంది

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తాం

వానాకాలం వచ్చినా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయరా..

రేషన్ షాపుల్లో ప్రజలు పడుతోన్న వెతలను తీర్చాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 6 (నినాదం న్యూస్) : తెలంగాణ మట్టిలో పుట్టిన మాణిక్యం, స్వాతంత్ర్య సమరయోధుడు దాశరథిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ సోయి ఏమాత్రం లేని ప్రభుత్వం తెలంగాణ ను పాలిస్తుండటం విచారకరమన్నారు. శుక్రవారం దాశరథి ని నిర్బంధించిన ఖిల్లా రామాలయం ను ఆమె సందర్శించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడారు. దాశరథి శత జయంతి సందర్భంగా ఆయన గొప్పతనాన్ని రేపటి తరాలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని తాను పలు సందర్భాల్లో ప్రభుత్వాన్ని కోరామన్నారు. అయినా దున్నపోతు మీద వానపడ్డట్టుగా ప్రభుత్వం తీరు ఉందన్నారు. జులై 22న దాశరథి శత జయంతి ఉందని ఇప్పటి నుంచి ఆయన జయంతి రోజు వరకైనా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దాశరథి స్ఫూర్తిని ప్రతిబింబించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. దాశరథి శత జయంతి ఉత్సవాలపై ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ ప్రకటిస్తుందో జూలై మొదటి వారం వరకు వేచి చూస్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే జులై 21,22 తేదీల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, ఉద్యమకారులను పిలిచి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దాశరథి నిజాం రాజ్యంలో జరుగుతోన్న అకృత్యాలను ఎండగడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని, తన కలం ద్వారా ప్రజలను జాగృతం చేసిన గొప్ప మనిషి అని గుర్తు చేశారు. వట్టికోట అళ్వార్ స్వామి, దాశరథి ని ఒకే బరాక్ లో బంధిస్తే నా తెలంగాణ కోటి రతనాల వీణ అని దాశరథి ఇదే ఖిల్లా రామాలయం జైలు నుంచి నినదించారని గుర్తు చేశారు. ఆ రోజు ఉద్యమ ఆకాంక్షను రగిల్చిన ఈ ప్రాంతాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దడానికి ఆ రోజు కేసీఆర్ గారి ప్రభుత్వం కృషి చేసిందని.. ఎమ్మెల్సీ గా తన నిధులు రూ.40 లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాశరథి శత జయంతిని గొప్పగా నిర్వహించాలని పలుమార్లు కోరానని.. ఆయన తెలంగాణ వారసత్వ సంపద అని.. ఆయన పోరాట పటిమను, రచనలను గుర్తు చేసుకోవాలని శాసన మండలిలో పదే పదే చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దున్నపోతు మీద వానపడ్డట్టుగా ప్రభుత్వం తీరు ఉందన్నారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయలేదని, రైతుల అవస్థలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం కోసం ప్రజలు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి వాటిని విస్మరించి ందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రేషన్ షాపుల్లో పేదలు పడుతోన్న ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



కోడంగల్, జూన్ 6 (నినాదం న్యూస్) : మండలంలో చేపడుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. బోంరాస్ పేట్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్ల పనులను అదేవిధంగా వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. ముందుగా బుర్రి తాండ నుండి బొంరాస్ పేట వరకు వయా మెట్లకుంట ద్వారా నిర్మించే రోడ్డు, టేకుల గడ్డ తాండ నుండి దారూరు మండలం గురుదొట్ల గ్రామం వరకు, సలిందాపూర్ జెడ్పి రోడ్డు వయా మాలకుంట నుండి ముద్దాయి పేట్ వరకు కలెక్టర్ పరిశీలించారు, జాతీయ రహదారి నుండి చౌదర్ పల్లి రోడ్డు, కొత్తూరు నుండి దేవనూర్, బోంరాస్ పేట్ మండల కేంద్రానికి రోడ్డు మార్గమధ్యలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను కలెక్టర్ తనిఖీ చేశారు, అదేవిధంగా బురాన్ పూర్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులను పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. మండలంలో చేపట్టే పనులను నాణ్యవంతంగా చేపట్టే విధంగా అధికారుల పర్యవేక్షణతో పాటు వేగవంతంగా అభివృద్ధి పనులను చేపట్టే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## తల్లీ..బిడ్డా క్షేమం

# రిషిక ఆసుపత్రి లక్ష్యం

ఆసుపత్రి ఎండి డాక్టర్ బి.రమేష్

రిషిక ఆసుపత్రిలో ఇక గైనిక్ సేవలు





జమ్మికుంట, జూన్ 6 (నినాదం): తల్లీ బిడ్డా క్షేమమే రిషిక ఆసుపత్రి అంతిమ లక్ష్యమని ఎండీ డాక్టర్ బి రమేష్ అన్నారు. జమ్మికుంట పట్టణం లోని రిషిక పిల్లల ఆసుపత్రిలో శుక్రవారం నూతనంగా గైనకాలజీ సేవలను ప్రారంభించామని ఆయన తెలిపారు. జమ్మికుంటలో 50 పడకలతో అత్యాధునిక సౌకర్యాలతో రిషిక పిల్లల ఆసుపత్రిని గతంలోనే ప్రారంభించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డా.రమేష్ తెలిపారు. ఇదివరకు శిశు పిల్లల వైద్య సేవలను మాత్రమే అందించిన ఈ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కె జ్యోతి రెడ్డి తన సేవలను అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇకపై రిషిక లోనే గైనకాలజిస్ట్ సేవలను అందించడంతో పిల్లలకు వచ్చే వ్యాధులకు వేరే చోటికి వెళ్లాల్సిన అవసరం లేదని అన్ని రకాల సౌకర్యాలతో ఈ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలను నవజాత శిశువులకు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తల్లి బిడ్డల సంక్షేమమే మా లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సొంత భవనంలో ఎన్ఐసియు, పిఐసియు సౌకర్యాలు ఉన్నాయని పచ్చ కామెర్లకు ఫోటో తెరపి అందిస్తామని 24 గంటల వైద్య సేవలతో పాటు ల్యాబ్, సెంట్రల్ ఆక్సిజన్ సదుపాయం స్పెషల్ ఏసీ రూమ్‌లు 24 గంటల మెడికల్ షాప్ అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లోనే ఆరోగ్యశ్రీ కలిగిన ఏకైక హాస్పిటల్ రిషిక మాత్రమే అని అన్నారు. ఆరోగ్యశ్రీ తో పాటు అన్ని రకాల ప్రైవేట్ ఇన్సూరెన్స్‌ల సౌకర్యం ఉందని ఆయుష్మాన్ భారత్ సేవలు అందిస్తామని ముఖ్యంగా ఎన్ పి డి సి ఎల్ ఉద్యోగులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందని ప్రభుత్వ ఉద్యోగులందరికీ రియంబర్స్మెంట్ సౌకర్యం అందిస్తున్నామని అన్నారు.

### గైనిక్ సేవలతో మరో ముందడుగు...



రిషిక ఆసుపత్రి ఎంతోమంది పిల్లల జీవితాల్లో వెలుగులు నింపిందని దానితోపాటు గైనకాలజిస్ట్ సేవలు అందించడానికి ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ కే జ్యోతి రెడ్డి ఎమ్మెస్ లాప్రోస్కోపిక్ సర్జన్ అందుబాటులో ఉంటూ గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తారని సంతానం లేని తల్లిదండ్రులకు ప్రత్యేక చికిత్సను అందిస్తుందని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ నార్మల్ డెలివరీ సిజేరియన్, హై రిస్క్ డెలివరీలను కూడా రిషికలో అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి, జూన్ 6: (నినాదం న్యూస్) : రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలువాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్‌డెస్క్‌లను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు సూచించారు. సదస్సులో కలెక్టర్ వెంట షాద్ నగర్ ఆర్డీఓ సరిత, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ జంగయ్య, సంబంధిత అధికారులు ఉన్నారు.



## వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

### 8న అన్నపూర్ణలో వివాహ విందు

తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కట య్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకు ముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.

NINADAM CINEMA

## బాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్ : హవా చాటుతున్న సౌత్ డైరెక్టర్లు

బాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర సంక్షోభంలో ఉంది. పెద్ద హిట్ వచ్చి చాలా రోజులు అవుతోంది. ఇక స్టార్ హీరోలు భారీ హిట్ కొట్టి ఏళ్లు గడుస్తోంది. బాలీవుడ్ నుంచి బలమైన సినిమాలు రాలేకపోతున్నాయి. ఈ క్రమంలో సౌత్ సినిమాలు బాలీవుడ్ ను దున్నేస్తున్నాయి. దీంతో బాలీవుడ్ హీరోలు సౌత్ డైరెక్టర్లతో సినిమాలు చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే షారుక్ ఖాన్ అట్లీతో మూవీ చేసి భారీ హిట్ అందుకున్నాడు. మొన్ననే సన్నీడియోల్ కూడా తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో మూవీ చేసి హిట్ అందుకున్నాడు. రణ్‌బీర్ కపూర్‌తో సందీప్ రెడ్డి వంగా మూవీ చేసి భారీ హిట్ ఇచ్చాడు. ఇలా సౌత్ డైరెక్టర్లు మంచి హిట్స్ ఇస్తుండటంతో బాలీవుడ్ హీరోలు సౌత్ వైపు చూస్తున్నారు. మంచి హిట్ డైరెక్టర్లను పట్టేసి మూవీలు చేస్తున్నారు. తాజాగా అమీర్ ఖాన్ కూడా లోకేష్ కనగరాజ్‌తో మూవీ చేస్తున్నట్టు ప్రకటించాడు. సల్మాన్ ఖాన్ కూడా తెలుగు డైరెక్టర్‌తో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అమీర్ ఖాన్‌తో వంశీ పైడిపల్లి సినిమా అంటూ మొన్నటి దాకా వార్తలు వచ్చాయి. హృతిక్ రోషన్ కూడా సౌత్ డైరెక్టర్ తో తన తర్వాత సినిమా ఉంటుందని సమాచారం అందుతోంది. ఇలా బాలీవుడ్ హీరోలు అందరూ సౌత్ డైరెక్టర్ల వైపే చూస్తున్నారు. పైగా సౌత్ డైరెక్టర్లు వారికి హిట్లు ఇస్తున్నారు. అదే వారిని సౌత్ వైపు చూసేలా చేస్తోంది.

## ప్రియదర్శితో మిత్రమండలి



టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబోతుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక కథానాయికగా నటించ బోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.

# సింగిల్ థియేటర్ల మనుగడకు ప్రమాదం

## ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగలగాలి

బన్నీ వాస్ ప్రస్తుత థియేటర్ల విధానం చూస్తే త్వరలోనే సింగిల్ థియేటర్లు మూతపడడం ఖాయమని నిర్మాత బన్నీ వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులను ఉద్దేశించి బన్నీ వాస్ కీలక పోస్ట్ పెట్టారు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ప్రస్తుతం పర్సంటేజీ విధానంపై కాకుండా ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. థియేటర్లలో విడుదలైన నెలలోపే ఒక చిత్రాన్ని ఓటీటీలోకి తీసుకురావడం వల్ల.. భవిష్యత్తులో సింగిల్ స్క్రీన్ థియేటర్లు భారీస్థాయిలో మూతపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎగ్జిబిటర్లు, నిర్మాతలు గ్రహించాల్సింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజీ విధానం కాదు.





ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అన్న విషయాన్ని వాళ్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావలా, నాది పావలా అని కొట్టుకోవడం కాదు. మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి. సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటీటీకి ఇవ్వాలనే టెండ్ కొనసాగితే రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా, మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తే థియేటర్లకు ప్రేక్షకులు దూరమైపోతారు. ఈ సమయంలో చాలామంది యజమానులు తమ థియేటర్లను నడపలేక మూసేస్తారని బన్నీ వాస్ పేర్కొన్నారు.

# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమాను లు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741